నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
శనివారం 20-1-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## గొలగాంలో రియాల్టర్ల బరి తెగింపు

అనుమతులు లేకుండా గ్రావెల్ పూడిక



### కోట్లలో వ్యాపారం.. అయినా అనుమతులు నిల్!

### -నిద్రావస్థలో రెవెన్యూ సిబ్బంది

**అనకాపల్లి రూరల్, జనవరి 19, మేజర్ న్యూస్:** మండలంలో రియాల్టర్లు మరీ బరితెగించి పట్ట పగలే చెరువులు, గెడ్డలు, కొండలను వదలకుండా ఇష్టానుసారంగా తవ్వు కుని ఎటువంటి అనుమతులు లేకుండానే వ్యవసాయ భూముల్లో గ్రావెల్ ఫిల్లింగ్ చేస్తున్నారు. వ్యవసాయ భూములకు ప్రభుత్వా నికి కన్వర్షన్ చెల్లించకుండానే వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తున్నారు. మూడు, నాలుగు అడుగుల ఎత్తు వరకు గ్రావెల్ ఫిల్లింగ్ చేసినా కనీసం పట్టనట్టు వ్యవహరిస్తూ, పూర్తి నిద్రావస్థలో ఉన్నారు రెవెన్యూ సిబ్బంది. అనకాపల్లి మండలం గొలగాం పంచాయతీ శివారు జగనన్న కాలనీకి ఎదురుగా గల పాతతాలారివాని పాలెం గ్రామానికి వెళ్ళే రహదారికి అనుకొని ఉన్న జంక్షన్ లోనే దర్జాగా గ్రావెల్ ఫిల్లింగ్ చేస్తున్నారు. అధికారులకు సంక్రాంతి పండగ సెలవులు కావడంతో రియాల్టర్లు ఇష్టారాజ్యంగా బరితెగింపు చర్యలకు పాల్పడుతున్నారు. సుమారు వంద ట్రిప్పులు వరకు గ్రావెల్ ను సమీప గెడ్డ, చెరువు, కొండలను తవ్వి తీసుకువచ్చి ఇక్కడ ఫిల్లింగ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంలో దిగువ స్థాయి రెవెన్యూ సిబ్బందికి లక్షల్లో ముడుపులు అందాయన్నది విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి ఫిల్లింగ్ చేసిన మిగతా 2లో



# విశాఖలో ఏ పార్టీ నెగ్గుతుందో..?

### కిమ్మనని టీడీపీ-జనసేన

### -పండుగ దాటినా జాబితా ప్రకటించని వైసీపీ



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్న్యూస్ :** విశాఖలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. రోజు రోజుకూ ఎన్నికల సందడి ఊరంతా హడావుడి చేస్తుంటే ఆశావహ అభ్యర్థుల్లో మాత్రం అయోమయం వెంటాడుతోంది. వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని మాత్రమే అధికారికంగా ఆ పార్టీ ప్రకటించింది. కానీ ఎమ్మెల్యే అభ్యర్థుల విషయానికి వచ్చే సరికి మాత్రం కిమ్మనడం లేదు. అన్ని నియోజక వర్గాలకు సమన్వ యకర్తలను నియమించి ఊపు మీద ఉన్నట్టు కనిపించినా అంత పటిష్ఠంగా అయితే క్షేత్ర స్థాయిలో ఆ పార్టీ లేదనే విషయం అర్ధమ వుతోంది. ఏ క్షణాన అయినా సమన్వ యకర్తలు మారిపోవచ్చన్న ప్రచారం జరుగు తోంది. ఆ పార్టీ రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్కు ఏ సీటు ఇస్తారో కూడా తెలి యని అయోమయంలో ఆ పార్టీ ఉందంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. ఎక్కడికక్కడ పంచాయితీలు రోజు రోజుకూ అధికార పార్టీకి తలనొప్పిగా తయారవుతున్నాయి. విశాఖ అర్బన్ విషయానికి వస్తే అన్ని నియోజక వర్గాల్లోనూ కుంపట్లు వేరు అవుతున్నాయి. ఒక్కొక్కరుగా పార్టీని వీడి వైసీపీ ఎలా గెలుస్తాదో చూస్తాం అంటూ సవాల్ విసురుతున్నారు. వైసీపీ గాలి బలంగా రాష్ట్రమంతా ఉన్న వేళ కూడా విశాఖ మహా నగరంలో టీడీపీ జెండీ రెపరెప లాడింది. దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి మాత్రమే వైసీపీ పట్ల ఆకర్షితుడైనా మిగిలిన సీట్లలో మాత్రం టీడీపీ బలంగా ఉంది. ఎన్నికలు మిగతా 2లో

## మిలాన్ - 2024 ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

### బ్యారికేడ్లు, మెయిన్ గ్యాలరీ, పార్కింగ్ సదుపాయాల ఏర్పాట్లపై పరిశీలన-భాగస్వామ్యమైన నేవీ, పోలీసు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు



**విశాఖపట్టణం, జనవరి 19, మేజర్న్యూస్ :** ఫిబ్రవరి 19 నుంచి విశాఖపట్టణం వేదికగా జరగనున్న మిలాన్ - 2024 వేడుకల ఏర్పాట్ల నిమిత్తం తీసుకోవాల్సిన చర్యలపై నేవీ, పోలీసు, వివిధ విభాగాల అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. పరేడ్ జరిగే బీచ్ రోడ్లో పలు ప్రాంతాలను సందర్శించి అవసరాలను గుర్తించారు. మెయిన్ రోడ్డు వైపు, బీచ్ వైపు చేపట్టాల్సిన చర్యలపై చర్చించుకున్నారు. సామాన్య పౌరులు రాక, పార్కింగ్ సదుపాయం, డబుల్ బారికేడింగ్, మెస్ బారికేడింగ్, ఎల్.ఈ.డి. స్క్రీన్లు, సీసీటీవీ కెమెరాల ఏర్పాట్లపై సమీక్షించుకున్నారు. డీసీపీలు శ్రీనివాసరావు, ఆనందరెడ్డి, తూర్పు నావికాదళ ప్రధాన కేంద్ర డిప్యూటీ నేవల్ ప్రోవోస్ట్ మార్షల్, కమాండర్ ఎట్ ఆర్మ్స్ ఉదయ్ అగర్వాల్, ఐఎన్ఎస్ కళింగ ఎగ్జిక్యూటివ్ అధికారి, కేప్టన్ దివాకర్ శంకర్, ఏడీసీపీలు, పలువురు ఏసీపీలు, ర.భ. శాఖ డీసీ ఫణీశ్వరరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు మిగతా 2లో

## సమగ్రంగా ఓటరు జాబితా

### -మూడేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న అధికారుల బదిలీ

### -25 న జాతీయ ఓటర్ల దినోత్సవం.

### -రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా .

**విశాఖపట్నం, జనవరి 19, మేజర్న్యూస్ :** రాష్ట్రంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తక్షణం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల్లో.. జిల్లాలో మూడు సంవత్సరాలు పూర్తిచేసిన అధికారులు, లేదా ఈ ఏడాది జూన్ 30 లేదా అంతకుముందు 3 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఉద్యోగులను మరో జిల్లాకు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సూచించారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2024, పెండింగ్ దరఖాస్తులు, పోలింగ్ కేంద్రాలలో వసతులు , శాశ్వత ఉద్యోగుల సమాచార సేకరణ, ఉద్యోగుల బదిలీలు వగైరా సమాచారంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం జిల్లా కలెక్టర్లతో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఈ నెల చివరి నాటికి బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఎన్నికల విధులు కొరకు శాశ్వత ఉద్యోగుల సమాచార సేకరణ చేయాలని ఆదేశించారు. ఈనెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి జిల్లా, మండల కేంద్రాలలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఏఆర్వోలకు మిగతా 2లో

## 22న తుది ఓటరు జాబితా ప్రకటన

**పార్వతీపురం, జనవరి 19, మేజర్న్యూస్:** ఓటరు తుది జాబితాను ఈ నెల 22వ తేదీన ప్రచురణకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మరియు ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామల రావు అన్నారు. జిల్లా పర్యటనకు శుక్రవారం విచ్చేసిన రోల్ అబ్జర్వర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటరు నమోదు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితా ఉండాలని అందుకు పక్కాగా తయారు చేయాలని స్పష్టం చేశారు. అనవసరపు పిర్యాదులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులు పూర్తిగా డౌన్ లోడ్ కావాలని ఆయన చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా విడుదలకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రతి పిర్యాధుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశామని ఆయన చెప్పారు. పివిటిజి ఓటర్లు ప్రతి ఒక్కటి పరిశీలించామని, యువ ఓటర్లను



చేర్చడంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో 1031 పోలింగ్ కేంద్రాలు 768 లోకేషన్లలో ఉన్నాయని అందులో గ్రామీణ ప్రాంతాలలో 719 లోకేషన్లలో 933 పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో 49 లోకేషన్లలో 98 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పన జరుగుతుందని ఆయన మిగతా 2లో

## విగ్రహాన్ని చూసిమోసపోవద్దు, జరిగిన దారుణాలు మర్చిపోవద్దు

### -విజయనగరం నియోజకవర్గ ఇంచార్జి పూసపాటి అదితి గజపతి రాజు



విజయనగరం టౌన్ జనవరి19(మేజర్ న్యూస్): విగ్రహాన్ని చూసి మోసపోవద్దని జరిగిన దారుణాలు మర్చిపోవద్దని తెలుగు దేశం పార్టీ విజయనగరం నియోజకవర్గ ఇంచార్జి పూసపాటి అదితి గజపతి రాజు సూచించారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూదళితులను చంపి డోర్ డెలివరీ చేసే వారిని చేరదీసే మనస్తత్వమ్ కంసమామ జగన్ రెడ్డి అని అన్నారి.జగన్ జనాభా ప్రాతిపదికన కేటాయించాల్సిన నిధులుసమకూర్చ కాకుండా, కేటాయించిన నిధుల పక్కదారిపట్టించి విగ్రహాలు పెట్టి దళితులను మోసం చేస్తున్నారని విమర్శించారు."అంబేద్కర్ విదేశీ విద్య" ను పూర్తిగా నిలిపివేశారని విమర్శించారు.ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లింపు జాప్యం వల్ల విద్యను దళితులనుదూరం చేశారన్నారు.బడుల నుండి తెలుగు మిగతా 2లో

## 25న సీఎం జగన్ సభకు సన్నద్ధం కావాలి

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, జనవరి 19,మేజర్న్యూస్ :** ఉత్తరాంధ్ర నుంచే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నందున ఈనెల 25న భీమిలిలో జరిగే భారీ బహిరంగ సభను దిగ్విజయం చేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే పని చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సభ విజయవంతానికి సన్నాహక సమావేశాలను మండల, నియోజకవర్గాల స్థాయిల్లో 21, 22, 23 తేదీలలో నిర్వహించాలని కోరారు. నియోజకవర్గ స్థాయి పార్టీ సమావేశాలను ఆయా ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలు నిర్వహిస్తారని క్రమశిక్షణతో పార్టీ బాధ్యులంతా హాజరై కార్యక్రమం విజయవంతానికి సూచనలు చేయాలని కోరారు. గురువారం విశాఖపట్నంలో పార్టీ ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని, అందుకు అనుగుణంగా కార్యాచరణని రూపొందించామని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని, దీనిని ప్రజలు చూస్తూ ఊరుకోరని, వచ్చే ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతారని కృష్ణదాస్ పేర్కొన్నారు.

### పరవాడ గెడ్డ, వాగులో కల్వర్టు

## పైపులు తొలగింపు

**పరవాడ, జనవరి 20, మేజర్ న్యూస్:**గెడ్డ వాగులో అక్రమ కల్వర్టును ఎట్టకేలకు రెవెన్యూ సిబ్బంది తొలగించారు .పరవాడ రెవెన్యూ సర్వేనెంబర్ 304 గెడ్డలో ఒక రియాల్టర్ అక్రమంగా నిర్మించిన పైపు కల్వర్టు, రహదారి నిబంధనలకు విరుద్ధమంటూ సూర్య దినపత్రిక వరుసగా కథనాలను ప్రచురించడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో గెడ్డ వాగులో నిర్మించిన పైపు కల్వర్టును రెవెన్యూ సిబ్బంది శుక్రవారం సాయంత్రానికి తొలగించారు. అక్రమాలకు పాల్పడ్డ రియాల్టర్ పై మాత్రం భూ ఆక్రమణ కేసు పెట్టేందుకు రెవెన్యూ అధికారులు వెనుకంజ వేస్తున్నారు.. గెడ్డ వాగులో అక్రమ కల్వర్టు తొలగింపు కు రెవెన్యూ సిబ్బంది వేల రూపాయలు ఖర్చు చేశారు. అక్రమాలకు పాల్పడ్డ రియాల్టర్ మాత్రం తనకు పట్టనట్టుగా వ్యవహరిస్తూ తనకు రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నాయని అంటూన్నాడు. పాపం పరవాడ రెవెన్యూ సిబ్బంది మాత్రం తొలగింపుకు నాలుగు రోజులు పాటు జెసిబి యంత్రంతో పనిచేయించారు. ప్రభుత్వ భూములు గెడ్డవాగులు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆక్రమణకు తొలగింపు అయిన ఖర్చును వారి నుండే రాబట్టినట్లయితే భవిష్యత్తులో అక్రమార్కులు భయపడే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంలో స్పందించి రియాల్టర్ పై క్రిమినల్ కేసు



## భారత్ జాతి ముద్దుబిడ్డ అంబేడ్కర్

### - ఆకాశమంత వ్యక్తిత్వమున్న మహోన్నతడు అంబేడ్కర్ మాజీ డిప్యూటీ సీఎం, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణ దాస్- నరసన్నపేటలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సంఘీభావ ర్యాలీ



**నరసన్నపేట, జనవరి 19 మేజర్న్యూస్ :** భారత జాతి ముద్దుబిడ్డ అంబేద్కర్ అని ఆకాశమంత వ్యక్తిత్వం ఉన్న మహోన్నత మనిషి అంబేద్కర్ అని శుక్రవారం నరసన్నపేటలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు.ఆకాశమంత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. విజయవాడలో 125 అడుగుల అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కు మద్దతుగా శుక్రవారం నరసన్నపేట పట్టణంలో సంఘీభావ ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ప్రజాసంకల్పయాత్రలో విజయవాడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కృష్ణా నది వద్దున ఆకాశమంత వ్యక్తిత్వం ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఇత్తడి స్టీల్ లోహాలతో తయారుచేసి నేడు ఆవిష్కరించారని, భారతదేశాన్ని సన్మార్గంలో నడిపించడానికి మిగతా 2లో

## కరణం ధర్మశ్రీ 'గెలుపు'

# వార్ వన్ సైడ్ !

### - గెలుపే ధ్యేయంగా పని చేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు- నాలుగు మండలాల్లో పెండింగ్ పనులు పూర్తి చేస్తున్న ఎమ్మెల్యే- ఈ 4ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసిన కరణం

**బుచ్చయ్యపేట, జనవరి 19, మేజర్ న్యూస్:** చోడవరం నియోజకవర్గం లో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ 2024 ఎలక్షన్ లో కచ్చితంగా గెలుస్తారు ఆయన గెలుపే మా లక్ష్యంగా పనిచేస్తామని నియోజకవర్గంలో ఉన్న సర్పంచులు ఎంపీటీసీలు తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చోడవరం



# భారత జాతి ముద్దుబిడ్డ అంబేద్కర్

(మొదటి పేజీ తరువాయి)

సరైన విధివిధానాలు, చట్టాలు గల రాజ్యాంగాన్ని నిర్మిం చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆకాశ మంత విగ్రహం తయారు చేసినా అంబేద్కర్ రుణం తీర్చుకోలేమని విజయవాడలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో సామాజిక సమత సంకల్ప కార్యక్రమాన్ని స్థానిక నరసన్నపేట వైఎస్ఆర్ కార్యాలయంలో కృష్ణ దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా యువ నాయకులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విజయవాడలోని సర్వాజ్య మైదానంలో 19 ఎకరాల విస్తీర్ణంలో 404 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ శిల్పాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంతో స్ఫూర్తిని కలిగించేలా ఉత్తర, దక్షిణ నాది,రాష్ట్రాలకు వారధిగా, ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డున ఉన్న విజయవాడ నగరంలో సామాజిక న్యాయానికి నిలువెత్తు రూపంలో దర్శనమిస్తుందని తెలిపారు. ప్రపం చంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపించిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్దేశించిన మార్గంలో అంతా నడవాలని సూచించారు. హక్కులు, అభ్యున్నత కోసం పాటుపడిన అంబేద్కర్ కు 206 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంబేద్కర్ పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అన్నారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీలు ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరగినాయుడు, వాన గోపి, జడ్పిటిసి చింతు రామారావు పిఎసిఎస్ అధ్యక్షులు పోన్నాన దాలినాయుడు, మొజ్జాడ శ్యామలరావు, గొల్లంగి వెంకట్రావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బుర్లి శంకర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొలగాంలో రియాల్టర్ల బరి తెగింపు

(మొదటి పేజీ తరువాయి)

గ్రావెల్ మాఫియాను, అనుమతులు తీసుకొని రియాల్టర్ను, వ్యవసాయ భూములను కన్వర్షన్ లేకుండా వ్యవసాయేతర అవసరాలకు వియోగిస్తున్న, అందుకు సహకరిస్తున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

## విశాఖలో ఏ పార్టీ నెగ్గుతుందో...?

(మొదటి పేజీ తరువాయి)

సమీపిస్తున్న వేళ దాదాపు 50 అసెంబ్లీ నియోజక వర్గాలకు, 13 లోక్‌సభ నియోజక వర్గాలకు సీఎం జగన్ ఆ పార్టీకి సంబంధించి జాబితా విడుదల చేసినా విశాఖ సిటీని మాత్రం అంటుకోలేకపోయారు.

**టీడీపీ జనసేన పరిస్థితి అంతేనా...?**

విశాఖలో మరో వైపు టీడీపీ జనసేన పార్టీల పరిస్థితి కూడా అలాగే ఉంది. వైసీపీ బలహీనతలను ఈ రెండు పార్టీలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోతున్నాయి. ఇప్పటి వరకూ ఉమ్మడి అభ్యర్థుల జాబితా కూడా ఈ రెండు పార్టీలు ప్రకటించలేదు. దీంతో ఆశావహుల్లో కూడా అయోమయం నెలకొంది. టీడీపీ జనసేన అభ్యర్థుల సీట్ల కేటాయింపు పెద్ద చిక్కుముడిగానే ఉంది. వైసీపీ ఏ రోజు కారోజు సమన్వయకర్తల జాబితాలను ప్రకటిస్తున్నా ఈ రెండు పార్టీలు మాత్రం కిమ్మనడం లేదు. దీంతో జనంలో కూడా ఓ విధమైన అసంతృప్తి కనిపిస్తోంది. ఇదిలా ఉంటే షర్మిలా రాకతో కాంగ్రెస్ పార్టీలో మంచి ఊపు కనిపిస్తోంది. అయితే టీడీపీ వైసీపీలను దెబ్బ కొట్టే స్థాయిలో కాంగ్రెస్ లేదు. ఏదైనా అద్భుతాలు జరిగితే తప్ప కాంగ్రెస్ కు పూర్వ వైభవం వచ్చే అవకాశాలు లేవు. ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలు నెరవేర్చుతామంటూ ఆ పార్టీ అధికారికంగా ప్రకటిస్తే తప్పా ప్రజలు నమ్మే పరిస్థితి ఇప్పట్లో కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో విశాఖ రాజకీయ పరిస్థితి ఏంటనేది కాలమే నిర్ణయించాలి.

## పరవాడ గెడ్డ,వాగులో కల్వర్టు పైపులు తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసి అక్రమ కల్వర్టును తొలగించడానికి అవసరమైన ఖర్చును అతని నుండి రాబట్టాలని పలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

భీమునిపట్నం, జనవరి 19, మేజర్ న్యూస్ : జై భీమ్ వివిధ రాజకీయ పార్టీలో ఉన్నటువంటి నాయకులకు మాజీ ఎమ్మెల్యేలకు,మాజీ మినిస్టర్స్ కు, మాజీ ముఖ్యమంత్రిలకు సహా ఎవరైనా గాని అంబేద్కర్ జోలికొస్తే ఆ తర్వాత జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యతలు మీరే అవుతారు. అంబేద్కర్ గురించి మాట్లాడేటప్పుడు ఉండాలి. మిమలన్ని కాపాడుకోవాలి మీకు హెచ్చరిక చేస్తున్నామని వైఎస్ఆర్ యువ నాయకులు ముక్కి కృష్ణ తెలిపారు.

## మిలాన్ - 2024 ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

వి. మణిరామ్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులు ఏర్పాట్లు చేయాల్సిన ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా డీసీపీ శ్రీనివాసరావు, తూర్పు నావికాదళ డిప్యూటీ ప్రోవోస్ట్ మార్షల్, కమాండర్ ఎట్ ఆర్మ్స్ ఉదయ్ అగర్వాల్ ఇతర అధికారులకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎన్.సి.బి. (నేవల్ కోస్టల్ బ్యాటరీ) నుంచి ఆర్.కె. బీచ్ వరకు అలాగే ఉడా పార్కు జంక్షన్ నుంచి ఆర్.కె. బీచ్ వరకు రోడ్డుకు ఇరువైపులా డబుల్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని నేవీ అధికారులకు సూచించారు. అదే విధంగా బీచ్ ప్రాంతంలో మెస్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ర.భ. శాఖ అధికారులకు చెప్పారు. సామాన్య పౌరులు వేచి ఉండేందుకు అనువుగా బాక్సులు ఏర్పాటు చేయాలని, అక్కడ ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఉంచాలని చెప్పారు. వాహనాల పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించిన వారు గతంలో మాదిరిగా ఏపీఐఐసీ గ్రౌండ్ లో వీఐపీ పార్కింగ్ సదుపాయం కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఏయూ మైదానంలో ఇతర వాహనాల పార్కింగ్ నిమిత్తం ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు, సూచనలు చేసేందుకు అనువుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏయే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులకు సూచించారు. తాగునీటి సదుపాయం, బయోటాయిలెట్ల వసతి కల్పించాలని చెప్పారు. ఎన్.సి.బి., గోకుల్ పార్కు, పిరల్స్ పార్కు, ఆర్కే బీచ్, విశ్వప్రియ పంక్షన్ హాలు, పామ్ బీచ్ వద్దనున్న మైదానాన్ని అధికారులు పరిశీలించారు.

## 22న తుది ఓటరు జాబితా ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. 24 కేంద్రాల్లో విద్యుత్, 62 కేంద్రాల్లో ర్యాంపులు, 44 కేంద్రాల్లో మరుగుదొడ్లు, 38 కేంద్రాల్లో తాగు నీరు అవసరమని గుర్తించామని, పాఠశాల విద్యా శాఖ పనులు చేస్తుందని, త్వరలో పూర్తి అవుతాయని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం. లావణ్య, పార్వతీపురం తహశీల్దార్ శివన్నారాయణ హాజరయ్యారు.

## సమగ్రంగా ఓటరు జాబితా

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి కేంద్రాలుగా ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి పెండింగ్ ఫారాలు లేకుండా తగిన చర్యలు చేపడతామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేస్తామని వివరించారు. ఎన్నికలకు సరిపడా స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని చెప్పారు. పిడబ్ల్యూడి ఓటర్లకు సంబందించిన వివరాలను ఈ.ఆర్.ఓలతో మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన ఎన్నికల పరిశీలకులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విషయమై చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఈఆర్ఓలు, సహాయ డిఐఓ పాషా, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ , ఎన్నికల డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని చూసిమోసపోవద్దు, జరిగిన దారుణాలు మర్చిపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమం తీసి, ఆంగ్ల మాధ్యమంపెట్టడం వల్ల దళితులు మధ్యలోనే చదువును వదిలివేయడంజరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఈప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దారుణాలపై సాయంత్రం బాలాజీ జంక్షన్ వద్ద గల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహంనకు పూలమాల వేసి నిరసన కార్యక్రమంనిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారు బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దుల నరసింగ రావు, ప్రధాన కార్యదర్శి గంటా పోలి నాయుడు, కార్యక్రమంలో పార్టీ శ్రేణులుపాల్గొన్నారు

## ద్వాదశ దేవాలయ భూములకు 23న వేలంపాట



**పూసపాటిరేగ, జనవరి 19, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి గణపతి తదితర దేవాలయ భూములకు ఈనెల 23న బహిరంగ వేలాన్ని నిర్వహించనున్న ట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి లక్ష్మీ బుద్ధ నగేష్ తెలిపారు. ఆలయానికి సంబంధించి మొత్తం మెట్టుతోపాటు పల్లపు భూములు సుమారు 32 ఎకరాలు ఉండగా ఆ భూములకు మూడేళ్లుగాను వేలం పాటను నిర్వహించడం జరుగుతుం దన్నారు. వేలంపాటలో ఆసక్తి ఉండి పాల్గొనేవారు ధరావత్తు చెల్లించి వేలంపాట లో పాల్గొనాలని అన్నారు. వేలంపాటలో పాల్గొనేవారు దేవాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి అన్ని షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

## సి డి ఎస్ ఎల్ యొక్క బహు - భాషా కార్యక్రమాలను ప్రారంభించిన సెబీ చైర్‌పర్సన్

**విశాఖపట్నం, జనవరి 19, మేజర్‌న్యూస్:** తమ రజతోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఆసియాలో మొట్టమొదటి లిస్టెడ్ డిపాజిటరీ అయిన సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సి డి ఎస్ ఎల్), క్యాపిటల్ మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లో ఇంక్లూజివిటీ, యాక్సెసిబిలిటీకి తన నిబద్ధతను వెల్లడించడానికి రెండు ప్రత్యేకమైన బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇటీవల జరిగిన రజతోత్సవ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలను సెబీ చైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండి సీఈఓ నెహాల్ వోరా మాట్లాడుతూ, "మేము మా అద్భుతమైన ప్రయాణం యొక్క 25 సంవత్సరా లను వేడుక చేసుకుంటున్న వేళ సెబీ చైర్‌పర్సన్ యొక్క కీలకమైన కార్యక్రమా లను ప్రారంభించడం గౌరవంగా భావిస్తున్నాము. ఇంక్లూజివిటీ యొక్క మా ప్రధాన విలువ ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఈ కొత్త ఆవిష్కరణలు మాకు కీలక మైలురాయిగా నిలుస్తాయి. ఇన్క్లూజివ్ ట్రస్ట్‌ని నిర్మించడానికి, పెంచడానికి అవసరమైన ప్రతి రంగంలోకి ప్రవేశించాలనేది మా ఆకాంక్ష" అని అన్నారు.

## తెలగ కులస్తులను బి.సి.లు గా పరిగణించాలి

### తెలగ కులస్తుల మండల కమిటీ వినతి



**తెర్లాం, జనవరి 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లో ఉన్న తెలగ కులస్తుల ను బి.సి.లు గా గుర్తించి వారిని పరిగినలోనికి తీసుకోవాలని రిజర్వేషన్ ప్రకటించా లని తెలగ కులస్తుల సంఘ్ మండల కమిటీ శుక్ర వారం తహశీల్దార్ రత్న కుమార్ కి వినతి పత్రాన్ని అందించారు. తెలగ కులస్తుల సంఘ్ జిల్లా అధక్ష్యు లు పి.వి.రావు పిలుపు మేరకు ఈ సంధర్భంగా వారు పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి. 1962. ముందు తెలగ కులస్తుల ను అణగారిన వర్గాలు గా అప్పటి ప్రభుత్వాలు పరిగణ న లోకి తీసుకున్నారు. కానీ కాల క్రమేణా ఆ కులస్తులను ఓ.సి.లు గా గుర్తించి దారుణమైన దుర్భర పరిస్థితుల్లో కి నెట్టేసారని వారు తమ ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజు రాష్ట్రం లో సుమారు 80 శాతం మంది తెలగ కులస్తుల వెనుకబడి తినడానికి నోచుకోని కుటుంబాలు కోకొళ్ళల ని చెప్పవచ్చని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో నివాస యోగ్యత లేక వలసలు అనివార్య మయ్యాయని ఎవరు ఎక్కడ మరణించినా ఆదుకొలేని ఏకాకిల లమిగిలాని తమ విచారాన్ని వ్యక్తం చేశారు. తమ పిల్లలను చదివించు కాలేక కూలీ పనులకు పెట్టీ వారిని కూలీల గామారుతున్నరే తప్ప ఎలాంటి ఉన్నత స్థాయిలో వెళ్లలేని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నాము అని వారు తమ ఆక్రణంద లు వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు ఆత్మ స్థైర్యం కోల్పోయి ఉద్యోగ అవకా శాలు ఉండవని తెలిసి ఆత్మ హత్యలకు సిద్ధ పడిన దౌర్భాగ్య స్థితిలో కొట్టమిట్టా డుతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రత్యక్ష రాజకీయాలలోకి రావాలని ఉన్న రిజ ర్వేషన్ లేకపోవ డంతో మరీ అణచివేతకు గురవుతున్న జాతి మాదని వారు గగ్గోలు పెడుతున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తెలగ కులస్తుల ను బి సి లు గా గుర్తించి రిజర్వేషన్ ప్రకటించాలని మండల కమిటి నాయకులు గోందా ల వెంకట రావు లక్ష్మి నారాయణ నారాయడు లక్ష్మోజి తదితరులు వినతి పత్రాన్ని అందించిన వారిలో ఉన్నారు.

## సిపిఐ నాయకులు ఊట అప్పన్న మృతి



**నరసన్నపేట, జనవరి 19, మేజర్‌న్యూస్:** సిపిఐ నాయకులు ఊట అప్పన్న. అనారోగ్యం వల్ల గురువారం సాయంత్రం మృతి చెందారు. ఈయన నరసన్నపేట పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ తరపున అనేక ఉద్యమాల్లో పాల్గొని. ఈయన అరటి పళ్ళు బండి వ్యాపారం చేసుకుంటూ కమ్యూనిస్టు పార్టీకి. ఎన్నో సేవలం దించారు అటువంటి అప్పన్న మృతి పట్ల పార్టీకి తీరంలోటని సిపిఐ నాయకులు నెయ్యల నారాయణ రావు. లక్కోజి శ్రీనివాస్. కృష్ణ. మధుసూదన్ రావు. అప్పన్న మృతి పట్ల. సంతాపాన్ని తెలియజేశారు.

# కరణం ధర్మశ్రీ 'గెలుపు' వార్ వన్ సైడ్ !

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గానికి 2019లో ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత నియోజకవర్గంలో పాదయాత్ర చేసి ప్రజలు తాలూక సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేశారు. అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రతి గ్రామానికి సచివాలయం ద్వారా 20 లక్షల రూపాయలు కేటాయించి ఆ గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి ఆయా గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. నియోజకవర్గంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కి గతంలో 80 కోట్లు ఇప్పుడు ప్రస్తుతం రూ.12.80 కోట్లు గ్రాంట్ రూపంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేత నిధులు మంజూరు చేయించారు. గంధవరం నుంచి రోలుగుంట వరకు బి.యన్ రోడ్డుకి 120 కోట్లు మంజూరు చేయించారు. ఆ రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఆలస్యం వల్ల పూర్తి కాలేదు ప్రస్తుతం 80 శాతం పూర్తి అయినా పనులు. 32 కోట్లతో బంగారుమెట్ట నుంచి కసింకోట రోడ్డు పూర్తి చేసుకున్నారు. 9 కోట్లతో రాజాం నుంచి తట్టబందు రోడ్డు పనులు పూర్తి చేసి ప్రారంభించారు. ఐదు కోట్లతో కే.నాయుడుపాలెం నుంచి బుచ్చంపేట వరకు తారు రోడ్డు నిధులు మంజూరు చేయించి ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. కోటి నలభై లక్షలతో వడ్డాది నుంచి గౌరీపట్నం వెళ్లే రోడ్డు పూర్తి చేసి ప్రారంభించారు. గోవాడ నుంచి భోగాపురం రోడ్డుకి 70 లక్షలు నిధులు మంజూరు చేయించి పనులు చేస్తున్నారు. చోడవరం, జుత్తాడా, సింహాద్రిపురం, నుంచి గజపతినగరం వరకు 98 లక్షలతో రోడ్డు వేయించడం జరిగింది. అదనంగా 12.50 కోట్లతో రావికవంతం జంక్షన్, మేడివాడ జంక్షన్, చోడవరం వెంకన్నపాలెం మధ్యలో కలవట్లు కి నిధులు మంజూరు చేయించారు. 20 కోట్లతో పిఆర్ గ్రాండ్ నుంచి బుచ్చయ్యపేట మండలంలో అయితంపూడి రోడ్డు, పెదమదిన నుంచి గుణంపూడి వరకు రోడ్డు, రావికమతం మండలంలో మరివలస రోడ్డు, గుడివాడ రోడ్డు, చోడవరం నుంచి పి ఎస్ పేట రోడ్డు, చోడవరం నుంచి లక్ష్మీపురం రోడ్డు ఈ రోడ్లన్నీ ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అదేవిధంగా కేంద్రమంత్రి నితిన్ గట్కారి ని ఏడుసార్లు కలిసి నియోజకవర్గానికి ఎన్నో నిధులు మంజూరు చేయించారు. గరవరం బ్రిడ్జి కూడా గత ప్రభుత్వాలు పూర్తి చేయకపోవడంతో 2019లో నుంచి నేను ఎమ్మెల్యే అయ్యాక 15 కోట్లతో పూర్తి చేసి ప్రారంభించామని తెలిపారు. నియోజకవర్గంలో 140 దేవాలయ నిర్మాణాల కోసం ఒక్కొక్క దేవాలయానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. నియోజకవర్గంలో 86 సచివాలయాలు పరిధిలో గల సచివాలయ భవనాలు, ఆర్బీకే కేంద్రాలు, హెల్త్ సెంటర్లో నిర్మాణం కోసం 86 కోట్లు తో సుమారు 50 సచివాలయాలు పరిధిలోని ఈ భవనాలన్నీ ప్రారంభం కూడా చేశారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో అన్ని స్కూళ్లు మరియు హాస్పటలను నాడు నేడు ద్వారా సుమారు 150 కోట్లు నిధులతో ఆధునికరణ చేశారు.

నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ఒక మంచి నాయకత్వాన్ని బలపరిచి వాళ్ల ద్వారా ఆ గాయ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. ఒక్క చోడవరం మండలం మే కాకుండా నియోజకవర్గంలో బుచ్చయ్యపేట, రావికమతం, రోలుగుంట మండలాల్లో సుమారు వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేయించారు. రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు చేయలేని వారిని పనులు ఎమ్మెల్యేగా కరణం ధర్మశ్రీ చోడవరం నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కేటాయింపు చేయించి పనులు పూర్తి చేయించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం వెళ్లి రోగులు తాలూకా కష్టనష్టాలు తెలుసుకొని మరింతగా సీరియస్ గా ఉన్న వాళ్లకి ఆరోగ్యశ్రీ కి రిఫర్ చేసి మెరుగైన వైద్యం అందించేలా కృషి చేశారు. ఈ నాలుగున్నర ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో మంచి పేరు ప్రత్యేకతలు సాధించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అని నియోజకవర్గం ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నారు. మళ్లీ 2024 లోని కరణం ధర్మశ్రీ నే ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం అని ఎంతో ఉత్సాహంగా నియోజకవర్గ కార్యకర్తలు ధైర్యంగా ఉన్నారు. ఇది మొన్న వడ్డాది లో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రలో కార్యకర్తల తాలూకా ఉత్సాహం చూస్తే తెలిసింది. అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో కన్నా చోడవరం నియోజకవర్గం వైసీపీకి మంచి పట్టున్న నియోజకవర్గంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తీర్చిదిద్దారు అని నియోజకవర్గ కార్యకర్తలు తెలిపారు. అలాగే జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఏ మండలంలో లేని విధంగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎక్కువ సర్పంచుల ను, ఎంపీటీసీ లను గెలిపించి వాళ్ళని ఉన్నత స్థానంలో కూర్చోబెట్టారు. అలాగే వాళ్ల గ్రామాలకు ఇటువంటి నిధులు కావాలన్నా వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించి ఆయా గ్రామాల తాలూకా అభివృద్ధికి కృషి చేశారు. పదేళ్లుగా ఉన్న ఎమ్మెల్యే చేయలేని పనులన్నీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేసి చూపించారు. ఏ గ్రామం వెళ్ళినా ఏ మండల కేంద్రం చూసినా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తాలూక ప్రతిభ ఎంతో అద్భుతంగా కనిపిస్తుందని ప్రజలు చెప్పుకుం టున్నారు. మళ్లీ 2024 ఎలక్షన్ లో చోడవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా కరణం ధర్మశ్రీ నే గెలిపించుకుంటాం అని నియోజకవర్గ ప్రజలు మరియు కార్యక ర్తలు ఎంతో అలాగే ఫస్ట్ స్టెప్ సొల్యూషన్స్ కంపెనీ నిర్వహించిన సర్వేలో కూడా ధర్మ శ్రీ కె ప్రజలు మొగ్గు చూపారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు నియోజకవర్గంలో రోజుకు ఒక విన్యాసం చేస్తున్నారు. నియోజకవర్గ ప్రతిపక్ష నాయకులు ఏ గ్రామం వెళ్లి చూసినా అక్కడ అభివృద్ధి తేట తెల్లగా కనిపించడంతో ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఫైనల్ గా 2024 లో చోడవరం నియోజకవర్గానికి వన్స్ మోర్ కరణం ధర్మశ్రీ అంటూ కార్యకర్తలు అందరూ ఫుల్ జోష్ లో ఉన్నా

# డా.బి.ఆర్. అంబేద్కర్‌కి పూలమాలలు, పాలాభిషేకములు

### - రామభద్రపురం మండల ఎంపీపీ, జడ్పీటీసీ
### - మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**రామభద్రపురం, జనవరి 19, మేజర్‌న్యూస్:** భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహనీయుడు యావత్ భారత జాతికి ఆదర్శ ప్రాయుడు విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనాన్ని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంబించనున్న క్రమంలో నేడు రామభద్రపురం లోని పేద హరిజన పేట లోని మండలం లోని వివిధ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ,చౌక్కాపు లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు అంతా కలిసి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి నివాళు లర్పించారు.సుమారు 18.81 ఎకరాల స్థలంలో రూ.400 కోట్ల ఖర్చుతో, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం,కాంస్య విగ్రహ ఆవిష్కరణ ఒక చారిత్రాత్మకమని తెలిపారు.అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా, పాదపీఠం ఎత్తు 85 అడుగులు అని, దీంతో మొత్తం విగ్రహం ఎత్తు 210 అడుగులు ఉంటుందన్నారు.ప్రపంచంలో ఇదే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం అని, దేశంలోని అతిపెద్ద విగ్రహాలలో మూడోది అని తెలిపారు.స్మృతివనం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతివనాన్ని తీర్చిదిద్దారని, విజయవాడకే ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనీ అన్నారు. అంబేద్కర్ అంటే అందరి వాడని,ఆయన అందించిన రాజ్యాంగం వల్లే ప్రజలు స్వేచ్ఛ, సమానత్వాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అంబేద్కర్ కి విశిష్ట స్థానం ఉందన్నారు. సామాజిక సాధికారత, సమతుల్యతను సాధించడం ద్వారా,అంబేద్కర్ మహనీయుని ఆశయ సాధనకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు.బి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అప్పికొండ లక్ష్మము నాయుడు జడ్పీటీసీ ప్రతినిధి నిర్మలమ్మ ,వైస్ ఎంపీపీలు ,ఎంపీటీసీ లు జేసీయస్ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడుమండలయువజన విభాగ అధ్యక్షుడు ఏక్ నాద్, వైసీపీ నాయకులు కనిమెరక అప్పారావు, అడ్డాల వెంకట రావు, మీసాల రామారావు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలగ కులస్తులను బీసీల్లో చేర్చాలి

### వెనుకబాటుతనంపై తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన తెలగ కులస్తులు



**పూసపాటిరేగ, జనవరి 19, మేజర్‌న్యూస్:** వెనుకబాటుతనానికి గురైన తెలగా కులస్తులను బీసీలుగా చేర్చాలంటూ మండలానికి చెందిన తెల్లగా కులస్తులంతా తాసిల్దార్ భాస్కరరావును కలిసి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఉత్తరాంధ్రకు చెందిన తెలగా కులస్తులంతా ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నామని తమను ఓసి జాబితా నుంచి బీసీలుగా చేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలగ కులానికి చెందిన నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు అల్లాడ రమేష్, పుప్పాల లక్ష్మీనారాయణ, పసుపులేటి గోపి, ఆకిరి ప్రసాదరావు, జలపారి శివ, వెంకట అప్పారావు లతో కలిసి మండలానికి చెందిన తెలగా కులస్తులంతా తాసిల్దార్ భాస్కరరావును కలిసి వినతి పత్రాన్ని అందించడమే కాకుండా అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న తమ కులస్తులను ఓసి జాబితా నుంచి బీసీ జాబితాల్లోకి చేర్చే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలంటూ కులపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అధికమంది ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారే కావడంతో వారికి ఎటువంటి ఆర్థిక వనరులు లేకపోవడంతో రెక్కాడితే గాని డొక్కాడనే పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలతో పాటు వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రమైన ఒరిస్సా రాష్ట్రంలో కూడా తెల్లగా కులస్తులను బీసీలుగా చేర్చిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వారిని బీసీలుగా గుర్తించాలంటూ డిమాండ్ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఈ నెల 20న రాస్తారోకో



**పార్వతీపురం రూరల్, జనవరి 19, మేజర్‌న్యూస్:** తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ గత 40 రోజులుగా దీక్ష చేస్తున్న అంగన్వాడీలకు మద్దతుగా జిల్లా కేంద్రంలో శనివారం రాస్తారోకోలు ర్యాలీలు నిర్వహించనున్నట్లు సిఐటియు కార్యదర్శి మన్మథరావు తెలిపారు .ఎందుకు సంబంధించి శుక్రవారం వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి డిమాండ్లను పరిష్కరిం చాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఆందోళనలను అణగదొక్కేందుకే కుట్ర పూరిత చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం దిగుతుంది తప్ప సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదని ఆరోపించారు. రాస్తారోకోలో జిల్లా అన్ని మూలల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా మేము సైతం అంటూ ప్రజా గాయకులు, కవులు సంఘీభావం తెలిపిన సంగతి తెలిసిందే.

## ఆర్థిక బకాయిల కోసం కొవ్వొత్తులతో నిరసన




**అరకులోయ, జనవరి 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక బకాయిల కోసం అరకులోయ పాత తాలూకా కేంద్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగు లు కలిసి శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యా య ఫెడరేషన్ (ఏపీ యుటిఎఫ్) రాష్ట్ర నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగు లు, ఉపాధ్యా యులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. స్థానిక మండల రెవె న్యూ కార్యాలయం వద్ద ప్రారంభమైన కొవ్వొత్తుల నిరసన ర్యాలీ పోలీస్ స్టేషన్, మా జీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం, అల్లూరి సీతారామ రాజు పబ్లిక్ స్కూల్ మీదుగా స్థానిక ప్రభుత్వ నివాసా నుబంధ పారిశ్రామిక శిక్షణా సంస్థ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరే షన్ రాష్ట్ర, జిల్లా స్థాయిల నాయకులు చిట్టిబాబు, రఘునాథ్, దేముడు మాట్లాడు తూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల మొండి వైఖరితో, పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక బకాయి లను వెంటనే చెల్లించాలని శాంతియుతంగా న్యాయపోరాటం చేస్తున్న వారిని నిర్బంధించడం ప్రభుత్వానికి తగ దనివారు పేర్కొన్నారు. ఆర్థిక బకాయిలైన ఏపీ జి ఎల్ ఐ రుణాలు, డి ఎ ఎరియ ర్స్, పిఆర్సి ఎరియార్స్ చెల్లించాలని, సరెండర్ లీవ్స్ జమ చేయాలని, 12వ పి.ఆర్. సి విధివిధానాలు రూపొందించి అమలు చే యాలని, మధ్యంతర భృతి ప్రకటించా లని రఘునాథ్, చిట్టిబాబు, దేముడు డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, శెట్టి.నారాయణ, పలు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 5 దరఖాస్తులు.

**దరఖాస్తులు స్వీకరించిన ఏపీ ఏ.శ్రీనివాసరావు.**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారరో=నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కు ఐదు దరఖాస్తులు వచ్చాయని కలెక్టరేట్ పరిపాలనాధికారి ఏ. శ్రీనివాసరావు తెలిపారు. నెలలో ప్రతి 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తామని, ఉద్యోగులు తమ సమస్యల పై గ్రీవెన్స్ కు ఫిర్యాదులు చేయవచ్చునని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

# గజపతినగరంలో ఘనంగా ముత్యమాంబ తల్లి తీర్థ మహోత్సవం



**చోడవరం, జనవరి 19 ,మేజర్ న్యూస్-1,** మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం ముత్యమాంబ తల్లి తీర్థ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. తీర్థ మహోత్సవం సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారికి పసుపు కుంకుమ, చీర సారెలు సమర్పించి, ధూప దీప నైవేద్యాల తో పూజలు నిర్వహించారు. సాయంత్రం తీర్థ మహోత్సవంలో పిల్లల కోలాటం, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# 22న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీవిస్తృత స్థాయి సమావేశం



**గరుగుబిల్లి,జనవరి19,మేజర్‌న్యూస్:** చినమేరంగిలో ఈనెల 22వ తేదీన జరగనున్న వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశకు మండలంనుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల పరిషత్తు అధ్యక్షులు మరియు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఉరిటి రామా రావు వెల్లడించారు.మండల పరిధిలోని మరుపెంట గ్రామం లో శుక్రవారము స్థానిక విలేకర్ల తోమాట్లాడారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనస భ్యులు పాముల పుష్పశ్రీవా ణి,పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశము నిర్వహిం చడం జరుగుతుందన్నా రు.ఈమేరకు మండలవైయ స్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,సచివా లయ కన్వీనర్లు,గృహసారథు లు,విధిగా విస్తృతస్థాయి సమా వేశంకు హాజరుకావాలని ఎంపీ పీ రామారావు కోరారు.

# కులగణన ప్రక్రియ ప్రారంభం

**కులగనన ప్రక్రియను పరిశీలిం చిన ఎంపీడీవో పైడితల్లి....**



**గరుగుబిల్లి, జనవరి19, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో కులగనన కార్యక్రమ మును ప్రారంభించడం జరిగిందని మండలపరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నా రు. మండలకేంద్రంలో శుక్రవా రం సచివాలయ సిబ్బంది నిర్వహించిన కులగనన కార్యక్రమమును పరిశీలించా రు.కులగణనప్రక్రియకు చేపట్టే సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేయడం జరిగిందన్నారు.కులగనన ప్రక్రి యను ఉన్నతాధికారుల నిర్దేశిం చిన లక్ష్యంలోగా పూర్తిచేయ నున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలోని ఆయా గ్రామాలలో కులగణన కార్యక్రమమును ప్రారంభించ డం జరిగిందన్నారు.ఈకార్యక్ర మంలో గ్రామ సచివాలయ సిబ్బంది బొబ్బిలి అభినాష్, నందివాడ శ్రీకాంత్,కునుకు శ్రీనివాసరావు,కోట్ల రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటువ్యాధి నివారణకు టీకా ఒక్కటేమార్గం

**ఉల్లిభద్రలోటీకా కార్యక్రమము పరిశీలించినఏడి**



**గరుగుబిల్లి,జనవరి19, మేజర్‌న్యూస్:** జాతీయపశువ్యాధి నియంత్రణ పదకంలో బాగము గా గాలికుంటువ్యాధి నివారణ కు సంబంధించి పశువులకు టీకాలు వేయడం జరుగుతుం దని గరుగుబిల్లి ఏరియా పశు వైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్ బి గణపతిరావు అన్నారు.మండలపరిధిలోని ఉల్లిభద్ర రైతుభరోసాకేంద్రం పరిదిలో శుక్రవారం నిర్వహిం చిన టీకాకార్యక్రమమును పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి కుంటువ్యాధి నివారణకు టీకాలు ఒక్కటేమార్గమని పేర్కొన్నారు.అదేవిధంగా గాలి కుంటువ్యాధి నివారణకు సంబంధించిన పశువులకు టీకాలు వేయడంఎంతో ఉప యోగమని వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించ వచ్చన్నారు.దూడల్లో మరణాలను తగ్గించి ఆరోగ్యంగా ఎదగ డానికి టీకాలుఉపయోగపడ తాయన్నారు.నాలుగునెలలు దాటిన ప్రతిపశువుకు విధిగా గాలికుంటువ్యాధి నివారణకు సంబంధించిన టీకాలువేయించాల్సిఉందన్నారు.మండల పశుసంవర్ధక శాఖఅధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా రైతుభరోసా కేంద్రాల పరిధిలో పశువులకు టీకాలను వేయడం జరుగుతుందని చెప్పారు.ఈకార్యక్రమంలో ఉల్లి భద్ర రైతుభరోసాకేంద్రం పశు వైద్యసిబ్బంది నిమ్మల శశికళ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందజేయడమే లక్ష్యం

**- మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు.**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలంలో గల రేబాక ఎంపీయుపి పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష - 2 కార్యక్రమాన్ని శుక్రవారం ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత విజయవంతం అవడంతో రెండవ విడత కార్యక్రమం ద్వారా ప్రజలకి ఆరోగ్యపరంగా ఉన్న సేవలు అన్నింటికీ స్పెషలిస్ట్ వైద్య బృందం అంతా గ్రామంలో ఒక దగ్గరే ఉండి ప్రతి ఒక్కరి ఆరోగ్యం స్థితిగతులు తెలుసుకొని, పరీక్షలు చేసి, ఎటువంటి ఇబ్బందులు ఉన్న బయట ఆసుపత్రికి ప్రభుత్వం ద్వారానే పంపించి వైద్య చర్యలు చేపట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ ప్రాంత ప్రజల తరఫున తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటి ఆరోగ్యం సర్వే యొక్క డేటా అంతా సేకరించి భవిష్యత్తులో వాళ్ళకి ఏ రకంగా అనారోగ్య సమస్యలు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రతి పేదవానికి కూడా మెరుగైన వైద్యం సహాయం అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షలో ఏర్పాటు చేసిన రక్త హీనత ఉన్న పిల్లలు, గర్భిణీల పట్టికను పరిశీలించారు. అలాగే అనంతరం ఎంపిపి చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మార్టూరు సన్యాసమ్మ, ఎంపీటీసీ మంత్రి సంతోషం, మార్టూరు భాస్కరరావు, మంత్రి సత్యనారాయణ, ఎంపీడీవో కే నరసింహారావు, ఈవోపీఆర్డి కే ధర్మారావు, ఏసిడిపిఓ టి శశికళ, స్పెషలిస్ట్ డాక్టర్లు, గ్రామ కార్యదర్శిలు, అంగన్వాడి సూపర్వైజర్లు, వైయస్సార్ సిపి నాయకులు, సంబంధిత అధికారులు, వాలంటీర్లు, హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీను సాధించుకోవాలి

**- బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సంఘ సేవకులు, బైరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. శుక్రవారం ఆయన నేటి దిన పత్రిక సూర్యతో మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ ప్రాంతంలో ఓపెన్ డ్రైనేజీ సిస్టమ్ వలన ఎక్కువ దుర్వాసన వెదజల్లుతుందని, ఎక్కడికక్కడ మురుగు నిల్వలు పేరుకుపోయి దుర్గంధం భరితంగా మారిందని అన్నారు. జీవీఎంసీ సిబ్బంది ఎప్పటికప్పుడు మురుగు నిల్వలను తొలగిస్తున్నప్పటికీ దోమల స్వైర విహారంతో ప్రజలు జబ్బులు బారిన పడుతున్నారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఎర్పాటు చేయడం వలన ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ వలన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయని, వీలైనంత త్వరగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటుకు కృషి చేయాల్సి ఉందని అన్నారు.

# పీలా పై వస్తున్న ఫేక్ వాయిస్ కాల్స్ ను ప్రజలు నమ్మవద్దు

**ఫేక్ వాయిస్ కాల్స్ పై జిల్లా ఎస్పీ కీ టీడీపీ నేతల పిర్యాదు.**




అనకాపల్లి, జనవరి 19, మేజర్ న్యూస్: ఫేక్ వాయిస్ కాల్స్ కారకులపై చర్యలు తీసుకోవాలని, ఓటమి భయంతోనే టీడీపీ పై దుష్ప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని వైకాపా 5 రూపాయిల కుక్కలు మోరిగినా నష్టం లేదని, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణని రాజకీయంగా ఎదుర్కోలేకే ఫేక్ వాయిస్ కాల్స్ వైకాపా పేటియం బ్యాచ్ చేస్తుందని టీడీపి నాయకులు మండిపడ్డారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో ఉన్న అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణపై వైకాపా చేస్తున్న ఫేక్ వాయిస్ కాల్స్ దుష్ప్రచారం పై చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ కీ, సైబర్ క్రైమ్ విభాగానికి పిర్యాదు చేశారు. పీలా గోవింద సత్యనారాయణపై వస్తున్న ఫేక్ వాయిస్ కాల్స్ ను అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు నమ్మొద్దని కోరారు.

# శంకరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

**ఇద్దరు మహిళలతో పాటు నాలుగేళ్లు బాలుడు మృతి.**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం శంకరం గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలతో పాటు నాలుగేళ్ల బాలుడు కూడా అక్కడికి అక్కడకే మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారంబిక్కవోలు గ్రామానికి చెందిన మృతులు పోలిరెడ్డి సత్యవతి, పోలిరెడ్డి కుమారి, నాలుగేళ్ల బాలుడు అభిరామ్ ఒకే కుటుంబానికి చెందిన వారని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన సుమారు 12 మంది రెండు కారులలో తీర్థ యాత్రలకు వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు ప్రమాదం జరిగిందని అన్నారు. తీర్థ యాత్రలో భాగంగా బిక్కవోలు నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి సూర్యనారాయణ స్వామి, శ్రీకూర్మం, సింహాచలం లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకొని కారులో తిరిగి వస్తుండగా అనకాపల్లి మండలం శంకరం వద్ద కారు టైర్ పంక్చర్ అయ్యి డివైడర్ను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. అనకాపల్లి డిఎస్పి సుబ్బరాజు మృతులను అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ తరలించామని తెలియజేసారు. ఘటనా స్థలానికి అనకాపల్లి రూరల్ పోలిసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ నరసింగరావు తెలిపారు.

# మరింత ఎక్కువగా రైతు రుణాలు మంజూరు

**- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి.**



**అనకాపల్లి, జనవరి 19, మేజర్‌న్యూస్:** జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు మరింత ఎక్కువగా రైతు రుణాలు మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండల సమావేశంలో చైర్మన్ చిక్కాల రామారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కల్పించే రుణ సదుపాయాలను గూర్చి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అర్హత ఉన్న వారిలో అవసరమైన వారందరికీ వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవన, బిందు సేద్య మొదలగు శాఖలకు సంబంధించి రుణాలను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీలైనంత ఎక్కువ మందికి రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి సమస్యలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పాడి పశువుల కొనుగోలుకు సంబంధించిన రుణాల విషయంలో పిఎం ఈజిపి సంస్థలైన కెవిఐసి, డిఐసి అధికారుల సమన్వయంతో రుణ ధరఖాస్తులను ఎక్కువ శాతం మంజూరు చేయించాలన్నారు. పంటలు దిగుబడి శాతం పెంచేందుకు, మార్కెటింగ్ చేసేందుకు రైతులు వ్యాపార సంస్థలకు అవగాహనతో రైతులకు మేలు చేసే విధంగా తగిన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, వివిధ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కు అధికారులు దిశానిర్దేశం చేయాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సలహా మండలి సభ్యులు ఎస్ .రమణ, ఏ.సూరి అప్పారావు, వ్యవసాయ శాఖ జేడీ మోహనరావు, సహకార బ్యాంకు మేనేజర్ వర్మ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రసాద రావు, మత్స్య శాఖ డిడి ప్రసాద్, ఉద్యానవన శాఖ డిడి ప్రభాకర్ రావు, ఏపీఎంఐపీ ఏడి జీవీ లక్ష్మి, డీఎస్ఓ కె వి ఎల్ ఎన్ మూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, తదితర శాఖల అధికారులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# స్పందన ఫిర్యాదులు సకాలంలో పరిష్కారం

**ఈ వారం 51 విజ్ఞప్తులు-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**పాడేరు:జనవరి 19, మేజర్‌న్యూస్ :** ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ముందస్తు అనుమతి పొంది మాత్రమే కింది స్థాయి సిబ్బందిని పంపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశమందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఫిర్యాదుదారుల నుండి 51 విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన లో అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి విచారాణాదికారిని నియమించాలని, సమస్య పరిశ్కారానికి చొరవ చూపి, పరిష్కార చర్యను సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆదేశించారు. అదేవిధంగా జగనన్నకు చెబుదాం పోర్టల్ లో అందిన ఫిర్యాదులపై కూడా సకాలంలో స్పందించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు సకాలంలో లాగిన్ అవ్వక పోవటం, సమస్య పరిష్కారం కాకుండా ఐనట్లు అప్లోడ్ చేయడం లాంటివి గుర్తించామని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం, 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలలో అందరూ పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

22, 23 తేదీలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా సెల్ టవర్ల ప్రారంభం.

ఈ నెల 22 లేదా 23 వ తేదీన జిల్లాలో 300 సెల్ టవర్ల ప్రారంభాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ విధానం లో ప్రారంభిస్తారని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ తెలిపారు. గతంలో హుకుంపేట మండలం భీమవరం, జి. మాడుగుల మండలం సుబ్బులు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం విజయవంతం చేయడ0 జరిగిందని గుర్తు చేస్తూ, ఈ నెలలో జరిగే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిఒ సూచించారు. ఆ రోజు పాడేరు మండలం ఈదులపాలెం, డు0బ్రిగుడ మండలం లయగండ లో వర్చువల్ ప్రారంబం ఏర్పాట్లు చేస్తున్నట్లు అభిషేక్ వివరించారు.ఈ స్పందన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె. కార్తిక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి.వి.రమణ అర్జీదారుల నుండి స్పందన విజ్ఞప్తులు స్వీకరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.

**స్పందనలో అందిన కొన్ని ఫిర్యాదులు**

ఎటపాక మండలం చింతల గూడెం గ్రామానికి చెందిన అంబటి వరలక్ష్మి తన వ్యవసాయ భూమిని వెబ్ లాండ్ లో నమోదు చేయాలని వినతి పత్రం సమర్పించారు.జి మడుగుల మండలం బీరం పంచాయతీ వి. కూడాపల్లి గ్రామస్తుడు బి. సింహాద్రి చావిడి వీధిలో సిసి రోడ్డు నిర్మించాలని కోరారు.రాజవొమ్మంగి మండలం లాగరాయి పంచాయతీ స్కూల్లో రెండో విడత నాడు నేడు పనులు చేశానని బిల్లులు విడుదల చేయాలని వి. బాలకృష్ణ వినతిపత్రం అందజేశారు.రాజవొమ్మంగి మండలం కాలనీకి చెందిన జి. నాగరాజు లబ్బర్తి గ్రామ చెరువు దురాక్రమనకు గురవుతోందని ఆక్రమంలో నిర్మూలించాలని వినతిపత్రంలో కోరారుపాడేరు మండలం గొండెలి పంచాయితీ పిల్లిపుట్టి గ్రామస్తులు ఎస్. రంజిత్, ఎస్. వికాస్ గొండెల నుండి పిల్లి పుట్టి గ్రామం వరకు మెటల్ వేసి వదిలేసారని రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.ఎటపాక మండలం చిన్న నల్లకుంట గ్రామానికి చెందిన బోల్ల సత్యనారాయణ తన వ్యవసాయ భూమిని వెబ్ ల్యాండ్ లో నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలో అంగన్వాడీ కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హైవే రోడ్డు యూనియన్ బ్యాంక్ జంక్షన్ వద్ద ఆందోళన చేపట్టి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పిస్తూ తమ నిరసనన్ని ప్రభుత్వానికి తెలియజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ బి పోతురాజు, పి సురేష్ కుమార్, సత్య నారాయణ అంగన్వాడి కార్మికుల చేపడుతున్న ఆందోళన శిబిరంలో పాల్గొని వారికి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే కొండమ్మ, సత్యవతి, జీ పవిత్ర ,మీనా, బుజ్జి,అంగన్వాడి కార్మికులు, హెల్పర్లు పాల్గొన్నారు.

## బుధరాయవలస పి.యస్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ



మెరకముడిదాం జనవరి 19 మేజర్ న్యూస్ :మెరకముడిదాం మండలం బుదరాయవలస పోలీస్ స్టేషన్ ను జిల్లా యస్.పి దీపికా పాటిల్ శుక్రవారం సందర్శించారు. సందర్శనలో బాగంగా రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేసారు.అంతరం ఆమె విలేకరుల తో మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు తగుముఖం పట్టాయన్నారు,జిల్లాలో 200 పైగా బెల్ట్ షాపులు నిర్వాహకులపై దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.సుమారు 2500 లీటర్లు నాటు సారా ధ్వంసం చేసినట్లు తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం నేరాలు అదు పులో ఉన్నాయన్నారు.ఈ తనిఖీలో ఆమెతో పాటు బొబ్బిలి డిఎస్పి శ్రీనివాస చక్రవర్తి, చీపురుపల్లి సిఐ ఉపేంద్ర, బుదరాయవలస స్టేషన్ ఎస్ఐ లోకేశ్వర రావు ఉన్నారు.

# పాడేరు ఎస్ హెచ్ఓగా ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరాణ



**పాడేరు, జనవరి19,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పోలీస్ స్టేషన్ లో ఎస్. హెచ్. ఓ గా ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.పాడేరు స్టేషన్ అప్గ్రేడ్ అయ్యి ఇన్స్పెక్టర్ ను ఎస్.హెచ్.ఓ గా చేసిన నేపథ్యంలో మొదటి ఎస్.హెచ్. ఓ గా నవీన్ కుమార్ ని నియమించారు. నవీన్ కుమార్ ఇదివరకు అముదాలవలస, రాజాం రూరల్, కాశీబుగ్గ ఇన్స్పెక్టర్ గా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారు. అనంతరం ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... పాడేరు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఎన్నికలు ప్రశాతంగా జరిగేందుకు అందరూ సహరించాలని కోరారు. ఇది వరకు పాడేరు సి ఐ గా చేసిన బొడ్డేపల్లి సుధాకర్ అల్లూరి సీతారమరాజు జిల్లా సోషల్ మీడియా సెల్ కు ఎలక్షన్స్ నేపథ్యం లో ట్రాన్స్ఫర్ అయ్యారని తెలిపారు.

# ఆడుదాం ఆంధ్ర ఆడలేక అలసిపోతున్న క్రీడాకారులు

**ఒకే టీముకు ఒక్కరోజే మూడు మ్యాచ్లు నిర్వహణ.**



**పాయకరావుపేట జనవరి 19 మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్రాలో ఆడలేక అలసిపోతున్నామంటూ పాయకరావుపేట సచివాలయం వన్ క్రికెట్ టీం కెప్టెన్ గొల్లపల్లి నాగు ఆవేదనను వెళ్లబుచ్చారు.ఆడుదాం ఆంధ్ర నిర్వాహకులు మ్యాచ్లు నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్ ముందస్తు సమాచారం ఇవ్వకుండా శనివారం ఉదయం 8 గంటలకు మ్యాచ్ ఉంది గ్రౌండ్ కి రావలసిందిగా తెలిపారు. అప్పటికప్పుడు మ్యాచ్ ఉందని చెప్పడం వల్ల టీం సభ్యులను సేకరించుకోవడం కష్టమైందని అన్నారు. అయినప్పటికీ ఏదోలాగా టీం సభ్యులను సమకూర్చుకొని మ్యాచ్ ఆడామని తెలిపారు.అయితే మ్యాచ్ పూర్తయిన ఐదు నిమిషాల్లోనే తమకు ఎటువంటి విశ్రాంతి ఇవ్వకుండా మరలా రెండో మ్యాచ్ ప్రారంభించారని తెలిపారు.రెండో మ్యాచ్ గెలిచిన వెంటనే మరలా మూడో మ్యాచ్ కూడా ఆడాలని నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు వాపోయారు.ఆడుదాం ఆంధ్ర లో పాల్గొంటున్న క్రీడాకారులకు కనీసం మంచి నీటి సౌకర్యం కూడా నిర్వాహకులు ఏర్పాటు చేయలేదని భోజనం చేయకుండానే వరుసగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూడు మ్యాచ్లు ఆడినట్లు తెలిపారు.ఆటగాళ్లకు కనీస విలువ ఇవ్వకుండా షెడ్యూల్ ఇష్టం వచ్చినట్లు వేశారని ఆరోపించారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిందని కానీ పాయకరావుపేటలో సరైన షెడ్యూల్ లేకుండా క్రీడాకారులకు సరైన సౌకర్యాలు కల్పించకుండా ఒక్క రోజే ఒక్క జట్టుకే మూడేసి మ్యాచ్ లు ఆడిస్తూ ఏదో మొక్కుబడిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తమలాంటి క్రీడాకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు గొల్లపల్లి నాగు ఆరోపించారు.

## డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు, పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్మన్ మురళి



బొబ్బిలి, జనవరి 19, మేజర్‌న్యూస్: బొబ్బిలి పట్టణం 10వ వార్డు గొల్లపల్లి లో భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహనీయుడిని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ కొనియాడారు. ఈ మేరకు గొల్లపల్లి లో శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ యావత్ భారత జాతికి ఆదర్శ ప్రాయుడు విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనాన్ని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఈ రోజు విజయవాడలో మా ప్రభుత్వం ప్రతిష్టించిన 206 అడుగుల అంబేద్కర్ మహాశిల్పం రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా ప్రతీక. అది 'స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్'. విజయవాడలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే కాదు యావత్ దేశానికే తలమానికం. ఇది 'స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్'. ఈ విగ్రహం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం అవుతుంది. ఈ విగ్రహం 81 అడుగుల పీఠంపై నిర్మించబడింది మరియు విగ్రహం 125 అడుగుల పొడవు, మొత్తం ఎత్తు 206 అడుగులకు చేరుకుంది. డాక్టర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం, మరియు 100 సంవత్సరాల క్రితం చరిత్రను తిరగరాసే సామాజిక, రాజకీయ, మహిళలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయన భావజాలం, తత్వశాస్త్రం దేశాన్ని, ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వార్డ్ వాలంటీర్స్, వైసిపి నాయకులు తుట్ట తిరుపతి, పెరుమాలి కుర్మారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్

### మున్సిపల్ చైర్మన్ మురళి




బొబ్బిలి, జనవరి 19, మేజర్‌న్యూస్: అంబద్కర్ స్ఫూర్తిని, ఆశయాలను ఆచరణలు కొనసాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఆయన తో పాటు వైఎస్సార్ సిపి నాయకులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల భగవంతుడు, నవభారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ శాస్త్ర కోవిదుడు, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హరిజన గిరిజన వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి అయిన, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారని బొబ్బిలి వైఎస్ఆర్సిపి నాయకులు వెల్లడించారు. విజయవాడ నడిబొడ్డులో, 19 ఎకరాల్లో, 400 కోట్ల ఖర్చుతో, అంబేద్కర్ స్మృతి వనాన్ని ఈరోజు ముఖ్యమంత్రి ప్రారంభించబోతున్న సందర్భంగా, ఆయనకు సంఘీభావంగా, ఈరోజు అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం, పూలాభిషేకం జరిపిస్తూ, ఆయన యొక్క గొప్పతనాన్ని వైఎస్ఆర్సిపి నాయకులందరూ గుర్తు చేసుకుంటూ, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. 85 అడుగుల ఎత్తు గల పీఠంపై, 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని ఈరోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు.. ప్రపంచ చరిత్రలో ఇదొక ఒక గొప్ప మైలురాయని నాయకులందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు, ఎంపిపి లక్ష్మీ, వైస్ చైర్మన్ చెలికాని మురళి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చోడిగంజి రమేష్ నాయుడు, కౌన్సిలర్ తెంటు పార్వతి, పిఏసిఎస్ అధ్యక్షుడు వంగపండు శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా సేవా కార్యమాలు కొనసాగిద్దాం

### వివిధ సేవా సంస్థల ప్రతినిధులు ఆత్మీయ సమావేశం

బొబ్బిలి, జనవరి 19, మేజర్‌న్యూస్: బొబ్బిలి కేంద్రంగా పలు రంగాల్లో కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహిస్తూ సమాజానికి మరిన్ని సేవలను అందించాలని పలువురు సామాజిక కార్యకర్తలు అభిప్రాయ పడ్డారు. శుక్ర వారం ఉదయం స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్ లోని ఎస్.ఎం.ఆర్. ఫంక్షన్ హాల్ లో యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ అధ్యక్షుడు ఎం విజయ మోహన్ రావు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళింగ వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు సుంకరి సాయి రమేష్ మాట్లాడుతూ ప్రతీ సంస్థ సభ్యుడు సామాజిక సమస్యల పట్ల సత్వర స్పందన కలిగి ఉండాలని కోరారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా బొబ్బిలి లో ఎక్కువ మంది వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా సాంస్కృతిక, కళా నైపుణ్యం , పర్యావరణ పరిరక్షణ,రక్త దానం, వస్త్ర, అన్న దానం, వైద్య సహాయం మొదలయిన వాటి ద్వారా విలువ కట్టలేని సహాయ కార్యక్రమాలు అందించడం అభినంద నీయమని అన్నారు. ఆనందోబ్రహ్మ సూపర్ సింగెర్స్ అకాడెమీ సలహాదారు గంటి ప్రసాద రావు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు తమ సేవా కార్యక్రమాల్లో యువతరాన్ని, బాల బాలికలను కూడా భాగ స్వాములు గా చేయాలని కోరారు. వివిధ సంస్థల ప్రతినిధులు తమ పరిధిలో సేవలు విస్తరిస్తూ ఆదర్శప్రాయంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో రచనా సమాఖ్య పి.నాగరాజు, ఎం.సి.హెచ్ గౌరు నాయుడు, గ్రీన్ బెల్ట్ సొసైటీ ఎస్వీ రమణ మూర్తి, ఎ .లక్ష్మణ రావు, టీ .వి.రమణ , కే.సత్య రాజు,



ఆనందోబ్రహ్మ జి. కరుణాకర్ , బి.రత్న కిషోర్, ఎస్.గంగరాజు, ఎస్. జాషువా , గాంధీ స్మారక నిధి జి. మహేష్, వి. కృష్ణ మూర్తి, బొబ్బిలి యోగా ఎస్. సన్యాసి నాయుడు, పి.సత్యనారాయణ అన్నపూర్ణ ఆర్. గోవింద రావు, గంగాధర్ టాలెంట్స్, బి.హెచ్. గంగాధర్, భీమవరం సేవా సంఘం సి.హెచ్.అప్పల నాయుడు, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్, బొబ్బిలి జోన్ తుమరాడ గంగాధర్ తాము చేపడుతున్న సేవాకార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

### - పాలాభిషేకం చేస్తున్న ఎంపిపి లక్ష్మీ

బొబ్బిలి, జనవరి 19, మేజర్‌న్యూస్: భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహనీయుడిని యావత్ భారత జాతికి ఆదర్శ ప్రాయుడు అని బొబ్బిలి ఎంపిపి లక్ష్మీ వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఈ మేరకు విజయవాడ స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రారంబించనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో నేడు బొబ్బిలి మండలం రంగరాయపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బొబ్బిలి మండల ఎంపీపీ,జడ్పీటీసీలు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు అంతా కలిసి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుమారు 18.81 ఎకరాల స్థలంలో రూ.400 కోట్ల ఖర్చుతో, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేద్కర్ స్మృతివనం,కాంస్య విగ్రహ ఆవిష్కరణ ఒక చారిత్రాత్మకమని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం ఎత్తు 125 అడుగులు కాగా, పాదపీఠం ఎత్తు 85 అడుగులు అని, దీంతో మొత్తం విగ్రహం ఎత్తు 210 అడుగులు ఉంటుందన్నారు. ప్రపంచంలో ఇదే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం అని, దేశంలోని అతిపెద్ద విగ్రహాలలో మూడోది అని తెలిపారు. స్మృతివనం ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం జెడ్పీటీసీ సంకిలి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రపంచంలోనే అద్భుతమైన కళాఖండంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతివనాన్ని తీర్చిదిద్దారని, విజయవాడకే ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందనీ అన్నారు. అంబేద్కర్ అంటే అందరి వాడని,ఆయన అందించిన రాజ్యాంగం వల్లే ప్రజలు స్వేచ్ఛ, సమానత్వాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే అంబేద్కర్ కి విశిష్ట స్థానం ఉందన్నారు. ఎమ్మెల్యే సోదరుడు శంభంగి వేణుగోపాల్ నాయుడు మాట్లాడుతూ



సామాజిక సాధికారత,సమతుల్యతను సాధించడం ద్వారా,అంబేద్కర్ మహనీయుని ఆశయ సాధనకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు,ఎంపీటీసీ కర్రి చిన్నం నాయుడు, పిఏసీఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు,వంగపండు శ్రీరాములు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఉత్తరావల్లి అప్పలనాయుడు, మండల యువజన విభాగ అధ్యక్షుడు నెమపు వెంకటేష్, వైసీపీ నాయకులు గేదెల సత్యనారాయణ, గోవిందరావు,బొద్దల సత్యనారాయణ,గొట్టాపు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో విజేతలను అభినందించిన బొబ్బిలి సిఐ నాగేశ్వరరావు

బొబ్బిలి, జనవరి 19, మేజర్‌న్యూస్: జనవరి 13వ తారీఖున విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో,బొబ్బిలికి చెందిన పలువురు విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు సీనియర్ తైక్వాండో కోచ్ ఎం సుధాకర్ యాదవ్ మీడియాకు తెలియజేశారు. విజేతల పేర్లు వరుసగా, గోల్డ్ మెడల్ సాధించిన వారు ఎన్ వంశీకృష్ణ,సిల్వర్ మెడల్స్ సాధించినవారు టీ లిఖితారావు,సిహెచ్ రేష్మ,కె రిషిక్ సాయి,వి భరత్ కుమార్, ఆర్ క్రితిన్,బ్రాంజ్ మెడల్స్ సాధించిన వారు బి మోహన్, లక్ష్య జైన్,పి జ్ఞాన దీపిక, మరియు డి హర్షిత్ రాములు. వీరందరినీ బొబ్బిలి పట్టణ సిఐ ఎం నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించి,భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు జూనియర్ కోచ్లు కూడా పాల్గొన్నారు.



## సూర్య విజయనగరం

## పక్కాగా కులగణణ చేపట్టాలి

### - ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలి, జనవరి 19, మేజర్‌న్యూస్: మండలం లోని ప్రతి గ్రామంలో పక్కాగా కులగణణ చేపట్టాలని సంబంధించిన అధికారులను, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ను ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని డిబ్బగుడివలస, గోపాలరాయుడుపేట, సిహెచ్ బొడ్డవలస తదితర గ్రామాల్లో జరుగుతున్న కులగణణ ను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు నుండి ఈ నెల 28 వ తేదీ వరకు సర్వే జరుగుతుందని తెలిపారు. ఈ కులగణణ లో సిబ్బంది తప్పనిసరిగా ఇంటింటి కి వెళ్ళాలని ఆదేశించారు. ఈ విషయం లో ఎలాంటి అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ సర్వే నివేదికలను ఎప్పటికప్పుడు మండల పరిషత్ కార్యాలయం నాకు తెలియజేయాలని చెప్పారు. కులగణణపై ప్రజలు ఎలాంటి ఆందోళనకు చెందవద్దు అని ఎంపిడిఓ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాడంగిలో ఇష్టారాజ్యంగా ఖైనీలు, గుట్కాలు అమ్మకాలు



బాడంగి, జనవరి 19, మేజర్‌న్యూస్: మండలంలోని ఖైనీలు గుట్కాలు ఇష్టారాజ్యంగా అమ్మకాలు జరుపుతున్నారు నెలలో సుమారుగాకోట్లాది రూపాయలు వ్యాపార లావాదేవీలు ఈ వ్యాపారంలో కొనసాగుతున్నాయి అని పలువురు అంటున్నారు మండలంలోని ఇద్దరు ముగ్గురు వ్యక్తులు కలిసి సిండికేట్ వ్యాపారం నిర్వహించి వాళ్ళు వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది అని వీటిని వినియోగించిన వ్యక్తులు మాత్రం అనారోగ్యంతో ఆసుపత్రి పాలు అవుతున్నారు అని కావునా ముందుగాసిండికేట్ వ్యాపారులు మీద చర్యలు తీసుకుంటే ఖైనీ గుట్కాల అమ్మకాలు మండలంలో పూర్తిగా నిలిచిపోతాయని పలువురు కోరుతున్నారు.

---

## సూర్య పార్వతీపురం

## చివరి వరకు పోరాటం తథ్యం

### - సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి



పార్వతిపురం రూరల్, జనవరి 19, మేజర్‌న్యూస్: గత 40 రోజుల నుంచి అంగన్వాడీలు చేస్తున్న పోరాటం ఎట్టి పరిస్థితుల్లో వెనుక అడిగేది లేదని చివరి వరకు పోరాడి తమ సమస్యలు పరిష్కరించుకుంటామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 39 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించకుండా భయపెడుతూ బెదిరిస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. సమస్య మూడు రోజుల్లో పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేయాలని అందుకు సిపిఎం రైతు సంఘం అన్ని ట్రేడ్ యూనియన్లు ప్రజా సంఘాలు మద్దతు తీసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు కోశాధికారి గొర్లి వెంకటరమణ సీతానగరం మండలం సిఐటియు కార్యదర్శి గవర వెంకటరమణ పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ బి. శాంతి, ఎం.గౌరీ, పార్వతమ్మ, జయలక్ష్మి, రాజేశ్వరి మరియు అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొలగిస్తామంటే..తాడోపేడో

### ఐసిడిఎస్ పిఓ తో వాగ్వివాదం



పార్వతిపురం రూరల్, జనవరి 19, మేజర్‌న్యూస్: తమ డిమాండ్లను పరిష్కరించ కుండా కేంద్రాల తాళాలు పగలగొట్టి, శాఖా పరంగా సోకాజు నోటీసులు ఇచ్చి అంగన్వాడీ కేంద్రాల గోడలకు నోటీసులు అంటించి ఇప్పుడేమో విధులకు హాజరు కాకపోతే తొలగిస్తామంటూ హెచ్చరిస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని, అటు ప్రభుత్వంతో ఇటు అధికారిక యంత్రాంగంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం గా ఉన్నామని సిపిఎం పార్టీ నాయకులు గొర్లి వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్పిఓ కార్యాలయానికి వెళ్లిన కార్యకర్తలతో పిఓ శ్రీనివాస్ దురుసుగా ప్రవర్తించారు. తక్షణమే ఆందోళన విరమించి విధులకు హాజరు కాకపోతే చేసేది ఏమీ లేదని ప్రభుత్వ సూచన మేరకు విధుల నుంచి తొలగించాల్సి వస్తుందని అంగన్వాడీ కార్యకర్తలకు చెప్పడంతో ఈ విషయం విన్న కార్యకర్తలు ఆగ్రహానికి గురై ఆయనతో వాగ్దేవి వర్గానికి దిగారు. ఇప్పటివరకు సిపిఎం పార్టీ మద్దతుతో సమ్మెబాట పట్టిన అంగన్వాడి కార్యకర్తలు అధికారులతో దిగి విధులను తొలగిస్తామంటే చూస్తూ ఊరుకోమని తమ ప్రాణాలు సైతం ప్రాణంగా పెట్టి తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకుంటామన్నారు. సంఘటనతో ఇరు వర్గాల మధ్య కాస్త ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరకు నచ్చ చెప్పడంతో కార్యకర్తలు వెనక్కి తగ్గారు.

## డ్రై డే పట్ల ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి



పార్వతిపురం రూరల్, జనవరి 19, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల ప్రకారము ప్రతి శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా నిర్వహించాలని దీనిపై ప్రజల్లో కూడా చైతన్యం తీసుకురావాలని జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్రావు అన్నారు. ఇందులో భాగంగా అయినా పట్టణంలోని 14వ వార్డుల్లో పర్యటించి డ్రై డే యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ వారిలో అవగాహన తెచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఒక్కరోజైనా వ్యర్థాలను తొలగించే నీటి గుంటలను శుభ్రపరిచి వాటిని ఎండ తగిలే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే దోమల బారిన పడకుండా రోగాలకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికిగుంటల్లో మురికి నీటిపై దోమలు లార్వా రూపంలో అండాలను విడుదల చేసి వాటి మూలంగా దోమలు భుగ్రంభించే అవకాశం ఉందని అందుకే సాధ్యమైనంత వరకు మురికి నీరు కొబ్బరి చిప్పలు టైర్లు కుండీల్లో దోమలు నిలయంగా మార్చుకుంటేనే వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి అన్నారు. ఆయనతోపాటు ఆ శాఖ సిబ్బంది ఏఎన్ఎం లో ఉన్నారు.

# వాస్తు ప్రకారమే ఆలయ నిర్మాణం పూర్తి

### ప్రముఖ నాడీ జ్యోతిష్యులు మురిపాక

పార్వతిపురం రూరల్, జనవరి 19, మేజర్‌న్యూస్: మండలంలోని పిట్లవలస గ్రామంలో వెలిసి ఉన్నటువంటి స్వయంభులింగమైన శ్రీ ఉమామహేశ్వర ఆలయ నిర్మాణం వాస్తుకు లోబడే జరిగిందని, ఆలయ పునర్నిర్మాణ పనులకు దాతలు ఎంతగానో సహాయ సహకారాలు అందించాలని ప్రముఖ నాడీ జ్యోతిష్యులు బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసు శర్మయ్య జి అన్నారు. శుక్రవారం అయినా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని స్వయంభుగా వెలసిన శివలింగం అని దీని యొక్క గొప్పతనం పూర్వీకులకు ఎంతగానో తెలుసని కాళిదాసు శర్మ అభిప్రాయపడ్డారు. గతంలో ఆలయం శిథిలావస్థకు చేరుకోవడం దర్శనం కోసం వచ్చిన భక్తులకు పలు రకాల ఇబ్బందులు ఉండవని ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని స్వయంభు లింగాన్ని అలాగే ఉంచి ,ఆలయాన్ని పునర్నిర్మాణం చేయడం జరిగిందని, శాస్త్రోక్తంగా చేయాల్సిన పూజలు హోమాలు జరిపిన తర్వాత పలు శాంతి



హోమం నిర్వహించి భక్తుల దర్శనార్థం ఆలయం సిద్ధం చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ శివాలయం మరింత ప్రాముఖ్యత సంతరించుతుందని, అలాగే రహదారి సౌకర్యానికి గ్రామస్తులు నాయకులు కృషి చేయాలని సూచించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉందాం

### - సమ సమాజ స్థాపనకు పెద్దపీట

### - సామాజిక సమత సంకల్ప సభలో జిల్లా కలెక్టర్




పార్వతిపురం, జనవరి 19, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు భారతీయులంతా కట్టుబడి ఉండాలని రాజ్యాంగ రచించడం ద్వారా సమాజంలో సమతుల్యత కోసం అంబేద్కర్ చేపట్టిన సేవలు అని నిర్వచ నియమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కొనియాడారు. శుక్రవారం ఉదయం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న గిరి మిత్ర సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ ఏర్పాటు చేసిన సామాజిక సమతా సంకల్ప సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజయవాడ కేంద్రంలో 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం విగ్రహావిష్కరణ శుక్రవారం జరగనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో సామాజిక సంకల్ప కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమాచార ప్రసార శాఖ చేపట్టిన అంబేద్కర్ జీవిత విశేషాలు ముఖ్య ఘట్టాలను ఉదరించిన ఫోటో ఎగ్జిబిషన్ను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి ఇతర శాఖల అధికారులు గిరి మిత్ర సమావేశం మందిరంలో తిలకించారు. అనంతరం సభను ఉద్దేశించి కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అన్ని వర్గాల సమన్యాయం కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎంతగానో ఉపకరిస్తుందని సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగి ఆర్థిక సామాజిక అభివృద్ధికి తోడ్పాటుకు కారణమైందని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించడంతోపాటు ప్రజలందరికీ అవసరమైన కనీస అవసరాలు అయినా నీరు విద్యుత్ వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధికి దిశా నిర్దేశం చేయడం జరిగిందని గుర్తు చేశారు. నేడు ప్రజాస్వామ్య స్వేచ్ఛ వాయువులను భారతీయులంతా ఆస్వాదిస్తున్నారంటే అందుకు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విధి విధానాలే మూలమని దేశంలో అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య విలువలు విరాజిల్లుతున్నయంటే రాజ్యాంగ ఫలితమేనని గుర్తు చేశారు. అంటరానితనం నిర్మూలన సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు అంబేద్కర్ ఎన్నో చర్యలకు ఉపక్రమించారని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వాడు కాదని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం భావితరాల భవిష్యత్తు కోసం రాజ్యాంగాన్ని రచించి చరస్మరణీయులయ్యారని తెలిపారు బౌద్ధ మతాన్ని స్వీకరించి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడిపారని ఆయన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పంచాయతీరాజ్ ఈ కృష్ణాజి సాంఘిక సంక్షేమ శాఖ డిడి గయాజుద్దీన్ డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు సామల సమాచారం తదితరులు అంబేద్కర్ జీవిత విషయాలను గూర్చి విపులంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ జగన్నాథ రావు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

### కళ్ళు మిరిమిట్లు గోలిపే విద్యుత్ లైటింగ్.

### భారీ స్టేజ్ ప్రోగ్రాములు...

### కుటుంబ సమేతంగా చూడతగిన అతిపెద్ద ఉత్సవం.

**అనకాపల్లి, జనవరి 19, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రలోని పేరుగాంచి 165 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, ఉపాధ్యక్షులు సీరంశెట్టి నర్సింగ్ రావు, సహాయ కార్యదర్శి పనస శ్రీకాంత్, కోశాధికారి వేల్పుల గణేష్ లు తెలిపారు. ఉత్సవంలో భాగంగా పట్టణంలోని నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి చిన నాలుగు రోడ్ల జంక్షన్ వరకు మెయిన్ రోడ్డు నిండా భారీ విద్యుత్ సెట్టింగులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆలయానికి పూర్ణ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో గుడి అలంకరణ చేపట్టామన్నారు. అలాగే వివిధ నేల వేషాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచే ఆలయ ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. భక్తుల సందర్శన అనంతరం అమ్మవారిని వేల్పుల వీధి, పట్టణ పుర వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో శనివారం నుంచి సోమవారం వరకు ఊరేగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం దగ్గర, దిశ పోలీస్ స్టేషన్ ఎదురుగా, పాత శారద బ్రిడ్జి వద్ద ప్రసాద వితరణ చేపడతామన్నారు. అలాగే విజయనగరం వారి పులి వేషం, తాడేపల్లిగూడెం వారి అమ్మవారి తలకాయలు





ప్రదర్శన, విశాఖ వారి వయ్యారి భామలు వగలమారి భక్తులు, విజయనగరం వారిచే గరిడి, కాకినాడ వారిచే గోపాల గోపాల డాన్స్ కార్యక్రమం, కృష్ణాజిల్లా వారిచే డబ్బుల డాన్స్, సబ్బవరం వారిచే పూసల డాన్స్, కొత్తూరు వారిచే తప్పుడు గుళ్ళు, ఇవే కాక కోలాటం కార్యక్రమం, తీన్మార్ డాన్స్, వేల్పుల వీధి నృత్య ప్రదర్శన, పాత శారదా బ్రిడ్జి నుండి చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ రామచంద్ర థియేటర్ నుండి పూడిమడక రోడ్డు రామాలయం వరకు భారీ స్టేజ్ ప్రోగ్రాములను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రాత్రి రెండు గంటలకు ప్రత్యేకంగా బణసంచా కార్యక్రమం సుమారు గంటపాటు ఏకధాటిగా ఉంటుందన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.

గౌరీ పరమేశ్వరుల పుట్టుక ఆలయ చరిత్ర..

సుమారు 170 సంవత్సరాల క్రితం స్థానిక వేల్పుల వీధిలో వేల్పుల అప్పల కుమార్తెలు అయినా ఇరువురు బాలికలు ఆజమా, గౌరమ్మ ఇరువురు ఆటలు ఆడుకుంటూ తన తోటి పిల్లలతో తాటాకు పందిరిలు వేసి బాలగైరమ్మగా చిన్న బొమ్మ పెట్టి తోటి పిల్లలతో ఆటలాడుతూ పూజలు చేస్తూ ఉండేవారు. తదుపరి అదే ఖాళీ స్థలంలో వేల్పుల కుటుంబీకులు కార్తీక మాసంలో మట్టి బొమ్మ పెట్టి 11 రోజులు పిల్లలతో పూజలు చేయించి వారు. ఇలా ఆనవాయితీగా జరుగుతూ వీధిలో ప్రజలందరూ కొలిచేవారు అలా కొంతకాలమునకు వేల్పుల వీధి పెద్దలు అందరూ కలిసి ప్రతి సంవత్సరం పందిరి వేయడం నెలరోజులు పూజించడం భాజా భజంత్రీలతో బొమ్మలాటలతో అనిపియటం ఇలా ఒక ఉత్సవ రూపం కల్పించి ఊరు పండుగల సాగేది. కొంత కాలానికి నాటి ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త వేల్పుల వీధి వార్డుపై పోటీ చేసి గెలిచిన కౌన్సిలర్ డాక్టర్ కొమ్మ నర్సింగరావు నాయుడు తన భార్య కొమ్మ పార్వతమ్మ పేరున 1923వ సంవత్సరంలో పక్కా గుడిని నిర్మించి వెలుపుల వీధి ప్రజలకు అప్పగించారు. వాటి నుంచి పెద్దల కృషితో ఈ ఉత్సవం అఖండ ఖ్యాతి చెందింది. తదుపరి శిధిలావస్థకు చేరుకున్న గుడిని స్థానిక వెలుపుల వీధి ప్రజల ఆర్థిక సహాయంతో సమిష్టిగా ఒక సుందర ఆలయం నూతనంగా 1922 సంవత్సరంలో నిర్మాణమైంది. నాటి నుంచి ప్రతి ఏటా అంగరంగ వైభవంగా ఆ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం దేదీప్యమానంగా విరాజిల్లుతోంది.



## విజయవాడ బయలు దేరి వెళ్లిన విశాఖ ఉత్తర వైసీపీ నాయకులు



అక్కయ్యపాలెం మేజర్ న్యూస్:శుక్రవారం విజయవాడ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరణ చేయనున్న డా" బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం..సామాజిక న్యాయ మహాశిల్పం కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద నుండి పలువురు నాయికులు విజయవాడ బయలు దేరి వెళ్లారు. ఈ బస్సులకు 14వ వార్డు కార్పొరేటర్ శ్రీ కటారి అనిల్ కుమార్ రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం యస్.సి, యస్.టి, నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శిష్టకరణాల క్యాలెండర్ ఆవిష్కరణ



మధువాడ,జనవరి19 మేజర్న్యూస్:జీవీఎంసీ 5 వ వార్డు పరిధి మారికవలస లో గల క్రీస్తు చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పీఎం పాలెం శిష్టకరణాల సేవా సంఘం," శ్రీహెల్ప్ ఆల్ అసోసియేషన్" సంయుక్త నిర్వహణ లో చర్చ్ పాస్టర్ గంటా రవి పాల్,శిష్టకరణాల సేవా సంఘం అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్ కుమార్, మరియు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణాల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మి, కోశాధికారి పాడి కనకమహాలక్ష్మి, ఉపాధ్యక్షురాలు లయన్ డొంకాడ వసంత, మేరీ రమ్య, సహాయక కార్యదర్శి సంతోష్ కుమార్, కుష్బూ, గౌరీ, సంతోషి, సత్య పార్వతి, తేజస్విని, చర్చ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్‌లో పాల్గొనండి

### 'జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ.



**విశాఖపట్నం, జనవరి 19, మేజర్ న్యూస్ :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ విశాఖ నగరాన్ని పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దే నేపథ్యంలో, ఎకో వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా "ఎకో -వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్" కార్యక్రమాన్ని జనవరి 21వ తేదీన ఉదయం 8 గంటలకు పోర్ట్ స్టేడియం లో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కన్వెన్షన్స్ నందు రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుచున్నదని, ఆసక్తి కల ఔత్సాహిక చిత్రకారులు జీవీఎంసీ ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ నందు పాల్గొని నగదు బహుమతులను గెలుపొందగలరని జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.విశాఖ నగరంలో ప్రజలు అందరూ ఎకో క్లీన్, ఎకో గ్రీన్, ఎకో బ్లూ, ఎకో జీరో ప్లాస్టిక్ , ఎకో జీరో పొల్యూషన్ అనే ఐదు అంశాల నందు అవగాహన కలిగి విశాఖ నగర అభివృద్ధికి సహకరించినట్లయితే మన నగరం పర్యావరణహితమైన పరిపూర్ణ విశాఖ నగరం గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో ప్రజల అవగాహనకు స్వచ్ఛంద సంస్థలను చైతన్య పరుస్తూ ఎకో వైజాగ్ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు జీవీఎంసీ నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జనవరి 21 ఆదివారం ఉదయం 8 గంటలకు నేషనల్ హైవేకు సమీపాన పోర్ట్ స్టేడియం లో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కన్వెన్షన్స్ నందు ఎకో వైజాగ్ మెగా ఆర్ట్స్ కాంటెస్ట్ ను రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో జీవీఎంసీ నిర్వహించడం జరుగుచున్నదని, ఈ కాంటెస్ట్ లో 15 సం..ల వయసు లోపు వారు జూనియర్ గ్రూప్ లో, 15 సంవత్సరాల పైబడిన వారు సీనియర్ గ్రూప్ లో పాల్గొనవచ్చని, సీనియర్ గ్రూప్ నందు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను గెలుపొందిన వారికి 25, 15, 10 వేల రూపాయల నగదును, జూనియర్ గ్రూప్ నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందిన వారికి 15,10,7 వేల రూపాయల నగదును , మరియు రెండు గ్రూపులలో 50 మందిని ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.కావున , చిత్రలేఖనంపై ఆసక్తి కల ఔత్సాహికులు వారి సృజనాత్మకతను వెలికి తీసి, ఎకో వైజాగ్ కు సంబంధించిన అంశాలను జోడిస్తూ అద్భుతమైన చిత్రాలను వేసి ఎకో వైజాగ్ అభివృద్ధికి సహకరించుటకు జనవరి 20వ తేదీలోగా ఉచితంగా పేర్లను నమోదు చేసుకొని ఈ మెగా ఆర్ట్ కాంటెస్ట్ నందు పాల్గొనాలని, పేర్లను నమోదు చేసుకునేందుకు సూచించిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసుకోవచ్చని, వివరాల కొరకు జీవీఎంసీ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను 9000086861 / 8555058575 మొబైల్ నెంబర్ల నందు సంప్రదించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

## మన ప్రాంతంలో వున్న ఆణిముత్యాలను గుర్తించండి



భీమునిపట్నం, జనవరి 19, మేజర్ న్యూస్ : మన ప్రాంతంలో ఉండే ఆణిముత్యాలను గుర్తించండనీ సినీ డైరెక్టర్ నక్కెన త్రినాథ్ అన్నారు. శుక్రవారం ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో ఆయన తన చిన్ననాటి స్నేహితుడు ముప్పెళ్ళ వంశీ ని కలవడానికి వచ్చిన నేపథ్యంలో స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను పద్మనాభం మండలం,పొట్నూరు గ్రామంలో నే జన్మించి అక్కడే చిన్నప్పుడు చదివాననీ, తర్వాత వేరే ప్రాంతంలో ఉండి పెద్ద చదువులు చదివి ఇప్పుడు సినీ రంగంలో 10 ఏళ్ళ నుంచి స్థిరపడిన కూడా ఈ ప్రాంతంలో ఉండే నన్ను ఇప్పటి వరకు ఈ ప్రాంత వాడినే అనీ గుర్తించలేకపోవడం మన దౌర్భాగ్యం అనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు నేను లోకల్ , సినిమా చూపిస్తామామ, హలో గురు ప్రేమకోసమే, ధమాకా తదితర సినిమాలు తీసాననీ ఇవన్నీ చాలా హిట్ సినిమా లేనని ఆ విధంగా నాకు చాలా గుర్తింపు వచ్చిందనీ అన్నారు.ఎవరైనా తమ ప్రాంతం నుంచి సినిమా రంగంలో కానీ ,ఎడ్యుకేషన్, క్రీడా తదితర రంగాల్లో పైకి ఎదిగినప్పుడు వారిని గుర్తించినట్లయితే వారితో పాటు మరో నలుగురు ఎదుగుతారనీ చెప్పారు. ఈ కార్యక్రమం లో కాళ్ళ నగేష్ కుమార్, గాడు వెంకటనారాయణ,గాడు శ్రీను,, ఎన్. వంశీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్ త్రినాధ్ ను నాయకులు సన్మానించారు.

## జీవీఎంసీ 1 వార్డు లో ముస్లిం సోదర్లను కలిసిన 1 వార్డు జనసేన అధ్యక్షురాలు భువనేశ్వరి.



తగరపువలస జనవరి 19 మేజర్ న్యూస్..జనవరి 19వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు 1వ వార్డు పరిధిలో ఉన్న మసీదుకు వెళ్లి ముస్లిం సోదరుల్ని, మత పెద్దలు 1వ వార్డు జనసేన అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి (తాతా రవి) నమాజ్ అనంతరం వారందరినీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . వారికి ఏమైనా సమస్యలు ఉంటే దయుంచి తన దృష్టికి తీసుకోవాల్సిందిగా కోరారు. వెంటనే ఆ సమస్యలను భీమిలి నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డా. పంచకర్ల సందీప్ గారు మరియు జనసేన పార్టీ పెద్దలు దృష్టికి తను తీసుకెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రభ,వెంపాడ లక్ష్మి,ఆదిలక్ష్మి, సంధ్య, సత్య, పరిమి ప్రీతమ్ కృష్ణ , శేఖర్ ,మరియు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## భూ దోపిడీ కోసమే టిఆర్‌ఓ విధానం అమలు

### ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం తక్షణం రద్దు చెయ్యాలి :

### తెలుగుదేశం యువనేత ఆడారి కిషోర్ కుమార్ మండిపాటు




**విశాఖపట్నం, జనవరి 19, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, 2022 (ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల చట్టం, 2022) తక్షణం రద్దు చెయ్యాలని తెలుగు దేశం నాయకులు ఆడారి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్ర వారం విశాఖ జిల్లా కోర్టు వద్ద న్యాయ వాదుల ధర్నా శిబిరానికి ఆయన సంఘీభావం ప్రకటించారు . ఈ శిబిరానికి విచ్చేసి నిరసనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవిన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు రద్దు కబోతున్నాయన్నారు. గత కాంగ్రెస్ పాలకులు ప్రవేశ పెట్టిన వక్ఫ్ చట్టం లాంటిదే ఇది అన్నారు. పైన తెలిపిన చట్టం ప్రకారం భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి ( టి ఆర్ ఓ ) నియమితమైన తరువాత ప్రజల తాలూకు స్థిరాస్తులన్నీ అట్టి టి ఆర్ ఓ పరిధిలోకి పోతాయన్నారు. ఈ చట్టం ప్రజల పాలిట యమపాశం కాబోతుందనీ , మీ పిల్లలకు మీరు పొలం ఇస్తూ దానపట్టా దస్తావేజు వ్రాయించాలంటే టి ఆర్ ఓ నుంచి అనుమతి పొందాలన్నారు.మీ అవసరాలకి మీ ఆస్తి అమ్ముకోవాలంటే టి ఆర్ ఓ అనుమతి కావాలి. మీరు బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని టి ఆర్ ఓ దగ్గర తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. సదరు డిక్రీని అమలుపరచమని కోర్టుకు వెళ్లాలంటే టి ఆర్ ఓ నిరభ్యంతర పత్రం ఇవ్వాలన్నారు. స్థిరాస్తి కొనుక్కుంటే రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత దాన్ని టి ఆర్ ఓ దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలనీ తెలిపారు. మీ ఆస్తికి సంబంధించి టి ఆర్ ఓ చేసినదే తుది నిర్ణయం. దానిని మీరు సాధారణ సివిల్ కోర్టులలో సవాలు చేయడం కుదరదు. మీ ఆస్తిని గాని టి ఆర్ ఓ ఎట్టి పరిస్థితులలోనైనా తన వద్దనున్న వివాదాల నమోదు రిజిస్టర్ లో కనుక చేర్చినట్లైతే సదరు చేరికను మీరు హై కోర్టులో తప్ప క్రింది కోర్టులలో సవాలు చేయడానికి వీలుకాదనీ మండిపడ్డారు. గత కాంగ్రెస్ పాలనలో హిందువులను భూ స్థాపితం చేసేందుకు కొన్ని భయంకర చట్టాలు అమలు చేశారన్నారు. నేటి వైకాపా పాలనలో ఈ దిక్కుమాలిన లాండ్ చట్టాలను ప్రవేశ పెట్టారన్నారు.టి ఆర్ ఓ నియమితమైన తరువాత పెండింగులో ఉన్న దావాలను కూడా టి ఆర్ ఓ పరిధిలో ఉంచి నమోదు చేయించుకోవాలి. మీకు బిన్నంగా ఏదైనా కోర్టు తీర్పు వచ్చిన తరువాత మీరు సదరు తీర్పును పై కోర్టులో అప్పీల్ చేయాలనుకుంటే టి ఆర్ ఓ దగ్గర ముందు నమోదు చేయించుకుని సదరు ధృవపత్రమును సదరు అప్పీలుతో జతపరచి మాత్రమే అప్పీలు చేసుకోగలుగుతారు. పై సందర్భాల్లో టి ఆర్ ఓ గనుక మీ వివాదాన్ని నమోదు చేసి సర్టిఫికెటు ఇవ్వకపోయినట్లైతే మీరు వేసిన దావాకాని, అప్పీలు కానీ చెల్లకుండాసంబంధించి మీరెవరికైనా పవర్ ఆఫ్ అటార్నీ ఇస్తే సదరు విషయాన్ని టి ఆర్ ఓ దగ్గర నమోదు చేయించుకోవాలి. మీ ఆస్తికి సంబంధించి ఇక ముందు మీరు ప్రతిక్షణం టి ఆర్ ఓ కనుసన్నల్లో బ్రతకాల్సుంటుంది.ఈ టి ఆర్ ఓ స్థానిక శాసనసభ్యుడు లేదా పార్లమెంట్ సభ్యుడు చేతిలో ఉంటాడనీ తెలిపారు. టి ఆర్ ఓ అధికార పార్టీకి కొమ్ముకాస్తూ. తన పరిధిలో జరిగే ప్రతి భూ లావాదేవీలను తన గుప్పెట్లో పెట్టుకుంటాడన్నారురిజిస్ట్రేషన్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు అందరూ కలిసి లక్ష మందికి పైగా చేయలేని పనుల్ని ప్రభుత్వం నియమించబోయే ఏ మాత్రం న్యాయ పరిజ్ఞానం లేని హాస్యాస్పదం అన్నారు.కంటి ముందున్నది పెను ఉపద్రవం. కానుకోకుంటే జరిగేది సకల వినాశనం.ఈ సమస్య ప్రజలందరిది పరిష్కరించుకోవాల్సిన బాధ్యత న్యాయవాదులకే కాదు ప్రజలందరిది కూడా అన్నారుఈ శిబిరంలో విశాఖ జిల్లా న్యాయవాదుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

## 'సినిమా డైరెక్టర్ త్రినాధ్‌కి ఘనసన్మానం



తగరపువలస జనవరి 19 మేజర్ న్యూస్ ఈరోజు తగరపువలస లో పుప్పాల వంశీ ఆధ్వర్యంలో ధమాకా, నేను లోకల్, హలో గురు ప్రేమ కోసం( ఉత్తరాంధ్ర వాసి) పద్మనాభం మండలం వాస్తవ్యులు డైరెక్టర్ త్రినాధ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కొప్పల రమేష్,సింగన్న బంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, పుప్పాల వంశీ, మండల పార్టీ అధ్యక్షులు,గాడు శ్రీను, గుడ్డాల ఎల్లయ్య, పద్మనాభం మాజీ మండల అధ్యక్షులు నగేష్, బీసపు అప్పలస్వామి, కొప్పల కృష్ణ మరియు కేబుల్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ సీనియర్ మహిళా వన్డే టీమ్‌కి విశాఖ నుండి ముగ్గురి ఎంపికప





మధువాడ,జనవరి19 మేజం "న్యూస్: సౌత్ జోన్ సీనియర్ మహిళా వన్డే క్రికెట్ టీమ్‌కి విశాఖపట్నం నుంచి ముగ్గురు అమ్మాయిలు 1) స్నేహ దీప్తి, 2) ఎం. దుర్గ, 3) ఎండీ షబ్నమ్ ఎంపికైనట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా స్నేహ దీప్తి సౌత్ జోన్ జట్టుకు వైస్ కెప్టెన్ గా ఎంపికైనట్లు తెలిపారు. వారికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. శరత్ చంద్రారెడ్డి, కార్యదర్శి ఎస్.ఆర్. గోపినాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ అత్యుత్సాహం



**ఆనందపురం జనవరి 19, మేజర్ న్యూస్ :**మండలం బోయపాలెం సిగ్నల్ వద్ద హైవేపై యూటర్న్ తీసుకుంటూ రాకపోకలు సాగిస్తున్న వాహనదారులపై ట్రాఫిక్ ఎస్ఐ అప్పలరాజు సిగ్నల్ జంపింగ్ అంటూ గంట పైన ద్విచక్ర వాహనాలు, ఆటోలను ఆపివేసి తీవ్ర ఇబ్బందులు పెట్టారు. బోయపాలెం ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర హైవేపై కాపులుప్పాడ వెళ్లే రోడ్లో నుంచి యూటర్న్ తీసుకుని మధురవాడ వైపు వెళ్లే వాహనాలు ఆపివేసి సిగ్నల్ జంపింగ్ అంటూ వాహనదారులపై చిందులు వేశారు. ఏళ్ల తరబడి ఇలా రాకపోకలు సాగిస్తున్న ఏ ఒక్కరోజు ట్రాఫిక్ పోలీస్ కూడా తప్పని చెప్పలేదని, ఇప్పుడు యూటర్న్ తీసుకుంటే తప్పు ఎలా అవుతుందంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తోక ముడిచి న ఎస్సై అప్పలరాజు.ఈ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్థానికులు ద్విచక్ర వాహనాలపై రోడ్డు దాటుతున్న సందర్భాలలో కూడా హెల్మెట్ లేదంటూ విధిస్తున్నారని వారు వాపోతున్నారు.తప్పు చేస్తే కేసు రాసుకొని వాహనాలు విడిచిపెట్టమని వాహనదారులు కోరినా పట్టించుకోకుండా బలవంతంగా వారి వద్ద నుంచి వాహనాలు తాళాలు, సెల్ఫోన్లో లాక్కుంటూ ఇతర సిబ్బంది తో రుబాబు చేస్తూ ఎస్సై అప్పలరాజు వాహన దారులు పై దౌర్జన్యానికి దిగుతున్నారు అని స్థానికులు వాపోతున్నారు ....దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వాహనదారులు , స్థానికులు కోరుతున్నారు.

## తెలగ కులానికి బి.సి.రిజర్వేషన్ కల్పించాలని తహాశీల్దారుకి వినతిపత్రం.



పద్మనాభం,జనవరి19,మేజర్ న్యూస్: పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న తెలగ కులస్తులను బి.సి.లుగా చేర్చి బి.సి.రిజర్వేషన్ కల్పించి తమకు న్యాయం చేయాలని తెలగ కులస్తులు శుక్రవారం తహాశీల్దారు కె. వేణుగోపాలకి వినతి పత్రంను అందజేశారు. అయితే రెడ్డిపల్లి, శేరీఖండం గ్రామాలలో పూర్వం నుండి సుమారు పదివేల మంది తెలగ కులస్తులగా ఉన్నారని వారు తహాశీల్దారుకి వివరించారు. తాము ఆర్థికంగాను సామాజకం గాను,రాజకీయంగాను వెనుకబడి ఉన్నారని వారు తెలిపారు. అంతేకాకుండా ఎనభై శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు ఉత్తరాంధ్రను వదిలి కూలి పనుల కోసం వలస వెళ్లారని వారు వాపోయారు. చదువులలో గాని, ఉద్యోగాలలో గాని ఎటువంటి రిజర్వేషనలు లేక తమ పిల్లలు చాలా నష్టపోతున్నారని వారు అన్నారు. అయితే 1962వ సంవత్సరం వరకు తెలగ కులస్తులకు రిజర్వేషన్ ఉండేదని, తరువాత దీనిని తొలగించారని చెప్పారు. ఈ రిజర్వేషన్ లేకపోవడమే తమ జాతి వెనుకబాటుతనానికి ముఖ్య కారణమని వారు ఆవేదన వ్యక్తం చేసారు.దీనిపై ఈ ప్రభుత్వంతో పాటు గత ప్రభుత్వాలకు ఇచ్చిన వినతి పత్రాలకు స్పందన లేదని వారు అన్నారు. తమ జాతికి బి.సి.రిజర్వేషన్ కల్పించి రానున్నతరానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైసీపీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు, మాజీ టీడీపీ అధ్యక్షుడు పుప్పాల రమణ, మాజీ జెడ్పిటీసీ దామోదరరావు, కులపెద్దలు పాల్గొన్నారు.

## మెగా ర క్తధాన శిబిరం గోడపత్రిక ఆవిష్కరించిన బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు



విశాఖపట్నంమేజర్ న్యూస్ :గాజువాక పాతకర్నవానిపాలెం బీజేపి కార్యాలయంలో రాఘవరెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తధాన శిబిరం గోడపత్రికను కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ జనవరి ఇరవై ఎనిమిదిన వుడాకోలనీ డబుల్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా రాఘవ రెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తధాన శిబిరంలో ఐదు వందల మంది యువకులు పాల్గొంటారని అన్నారు. రక్తధానం చేసి మరొకరికి ప్రాణ ధానం చేయండని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రాఘవరెడ్డి హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ ద్వారంపూడి సూర్యనారాయణ రెడ్డి, కర్రి నారాయణరెడ్డి, తమలంపూడి వీర రాఘవరెడ్డి, తమలంపూడి సత్యనారాయణ , వి .విజయ్ కుమార్ ,ఎస్ కే నాగూర్, శరత్, రమేష్, మధు, సంతోష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.